ఆకాశవాణి

(మాసపత్రిక)

పత్రికాధిపతులు

అయ్యగారి బాపిరాజు.

సూరంపూడి సత్యనారాయణమూర్తి.

**Vol. 1.** } రాజమహేంద్రవరము: నవంబరు. 1912. { **No. 3.**

# ఆంధ్రభాషాపరిషత్పత్త్రికావిమర్శనము.

చెన్నపట్టణమునందలి ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడిన "ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక" ప్రథమసంపుటము మొదటిసంచికను జదివి యానందించు భాగ్యము మాకలవడినది. ఇది మూఁడునెలలకొకసారి ప్రకటింపఁబడుచుండును. ఇందు విద్యార్థులు చక్కనివ్యాసములు వ్రాయుచుందురు. ఈసంచికయం దీక్రిందివ్యాసములు గలవు.

1. పరిషత్ప్రయోజనములు. చెన్నాప్రగడ భానుమూర్తిపంతులుగారు
2. ఆంధ్రమహాకవి ప్రశంస. (పద్యములు) తిరుపతి వెంకటేశ్వరకవులు
3. ఆంధ్రభాష. మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు.
4. దేశచరిత్ర స్వరూపప్రయోజనములు (కొంతభాగము.) } జయంతి రామయ్యపంతులు గారు
5. [illegible] సూరంపూడి [illegible],

ఆ కా శ వా ణి.

6. [illegible] వాని యభివృద్ధి ([illegible] భాగము) } ప్రచారి నరసింహముగారు.

ఇందలి ప్రతియక్షరమును ప్రతియాంధ్రుఁడును చదివి జ్ఞాపకముంచుకొనఁ దగినది. లేఖకులందఱును సుప్రసిద్ధులగుటచే వ్యాసములఁగూర్చి విశేషముగ మేము వ్రాయనక్కఱలేదు. ఇంచుక చదువనేర్చిన యాంధ్రజనుఁడెవ్వఁడైన పరిషత్ప్రయోజన విషయమున భానుమూర్తి పంతులుగారు వ్రాసిన వ్యాసము నొక్కమారు చదివెనేని తనధర్మమును దెలిసికొని తన దేశాభివృద్ధికై యత్నింపకపోఁడు. శ్రీరామయ్యపంతులుగారు తమ విరామసమయముల నీయుద్యమమునకు వినియోగించి యాంధ్రదేశమునకెంతటి మహోపకారము నొనగూర్చుచున్నందులకు ఆంధ్రులెల్లరు కృతజ్ఞులు కావలయును.

శాసనములనుక భాసంగ్రహమే కాకుండ, సంపూర్ణమైన భాషాంతరీకరణముఁ గూడ నాపత్రికను ముద్రించిరట్లో, ఆకాలమునాటి యభిప్రాయములను దెలిసికొనఁగోరు సంస్కృతభాష నెఱుంగనివారికి చాలనుపయోగముగనుండునని మాయభిప్రాయము. పుటలపై శీర్షికగా రెండువైపులను "ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక" యని యుండుటకంటె యొకపత్రిక నాపేరును రెండవపత్రిక విషయమును యుండిన బాగుగ నుండునని తలంచుచున్నారము. చందాదారులకు సంవత్సరమునకు రు 3—0—0 లనియు ప్రతి 1 కి రు 1—0—0 యనియు వినుచున్నారము. పత్రికయందభిరుచిగల పేదసాదలకందఱకు సందుబాటగునటుల మూల్యము నొక్కింత తగ్గింపవలయునని కోరుచున్నారము.

శ్రీరస్తు.

# శ్రీకృష్ణభారతము.

ఇది కవిరాజు శ్రీమాన్ కృష్ణమూర్తిశాస్త్రి గారిచే సభినయముగా రచియింపఁబడు చున్నది. మే మొకసందర్భమున నందుఁ గొంతిభాగము విని యెంతయు నానందించి దానిలోని కొన్నిపద్యములు వారిం గోరి పుచ్చుకొని మాపత్రికాపాఠకులకుఁగా వాని నీక్రిందఁ బొందుపఱచుచున్నారము.

(కుంతియుం బాండవులు నేకచక్రపురంబున నున్నప్పుడు)

చ. కొడుకులు భిక్ష మెత్తఁ జన గొంతియు వాయుతనూభవుండు న
న్వాకిటి నడ్రిగేహమున నెవ్వఁడ యుండినయంతలోనఁ బె
న్వడి నొకపెట్టి గొల్లుమని పట్టఁగ నార్తరవంబు పుట్టినన్
గడు నెడ దప్పితల్లి పృథ గాదిలిపట్టిని జూచి యిట్లనున్.

మ. మనలం బ్రోవంగఁ బోలె నిన్నిదినముల్ మన్నించి ప్రేమించుచున్
దనయింటన్ భిక్షంబు రానియెడలం దాఁ బెట్టి పోషించె నీ
మునితుల్యుండు మహానుభావుఁ డితని కేదో కీడు వాటిల్లెనో
యన నార్తధ్వని యయ్యెడుం దనయ! నీ వాలించితే దానినిన్.

క. చేసినమేలు మఱవమియుం, జేసినదానికిని బదులు సేతయు మెప్పుం
జేసి మెలఁగుటయుఁ దనుజ, న్మా! సామాన్యంబు మర్త్యమం బుత్తమమున్.

... ........(అని వానితో నటులఁ బోయి యున్నప్పుడు విప్రుండు)

శా. ఈసంసార మసార మార్తికర మాహీనోగ్రనిర్లోకక్రియా
వాసం బింద్రియజీవితంబు చపలాపాయం బవస్థావ్రజం
బీసంయోగవియోగదుఃఖము లివీ యేమాత్రము సంసారికిన్
గాసిల్లం బొనరించి నారకమహాకష్టంబులం గట్టెడున్. ................

చ. అనలుఁడు సాక్షిగాఁ బరిణయం బగుదాని మదర్థకాయయై
తనకును సాక్షియై యగుదానిఁ బ్రజావతి యైనదాని భూ
జనములయందు [illegible] యైన తగుదాని దీనినిన్
[illegible] నే నెటు సాహసించెదన్.

క. [illegible] యఁ దెలియు [illegible] ముఖంబుం
[illegible], [illegible] రాక్షసుఁడు మెసఁగఁ బోవఁ గలఁడే,

............(అని విచారించుచుండ నది యెఱింగి కుంతి వాని కిట్లనియె)

చ. ఒకకొడుకొక్కకూఁతురుగ నుంటివి నీవు కుటుంబివై భవ
త్సుకరుణ నింతకాల మిటఁ దుష్టిగ నుంటిమి మేము మీ నెగుల్
వికలత లేక తీర్ప నగు నింటికినై యెవ్వరు నాకుఁ బుత్రు లం
దొకరుఁడు నీకుఁ గా బకునియొద్దకుఁ జేకొనిపోవు నిబ్బలిన్.

వ. అనిన విని నోడి బ్రాహ్మణుండు చెవులు మూసికొని.

చ. హరహర యెట్టిపాతకము లాడఁగ వింటిని బ్రాహ్మణుండనై
మరణము వచ్చు నందు మతి మాలి భయంబున బ్రాహ్మణోత్తముం
బరమపవిత్రునిన్ దనుజువాతను ద్రోయఁగ సమ్మతించి దు
ర్భరదురితంబు రా నిహావరంబులకుం జెడిపోవ నేర్తునే.

............(కుంతి వానికిఁ దనకొడుకు బలంబు చెప్పి యొప్పించి యున్నంత
ధర్మజుండు వచ్చి యది యెఱింగి తల్లి కిట్లనియె)

సుగంధి. ఎంత సాహసంబు సేసి తెంత దుష్కృతంబు ని
కింతవాని భీమసేను నిట్లు వమ్ము సేయఁగా
నంతరంగ మొప్పెనో గదమ్మ యొల్ల బిడ్డకై
చింత లేక కన్నబిడ్డ చెడ్డ కెంతు వక్కటా.

సీ. ఇతనిబల్మిన కాదె జతుగృహంబునఁ జాక నడిరేయి మనము వెల్వడఁగఁ గంటి
మితనితాల్మిన కాదె చితి పెట్ట నున్నవిరోచను నగ్గి పెల్లేచ వింటి
మితనిచెల్మిన కాదె ప్రతిఘటించుహిడింబు పెనువాతఁ బడ కిట్లు మనము మంటి
మితనికల్మిన కాదె కితవుల ధార్తరాష్ట్రులఁ దోలి రాజ్యంబు నిలుప నుంటి.

తే. మిట్టిమహాభీమసేనుని మట్టుపెట్ట, నెంచుచుంటివి పొరుగింటికించ వాప
శోకభరమున నీబుద్ధి కాక జెంది, మంద మయ్యెను గాక యే మందు నమ్మ.

చ. అనవుడుఁ గుంతి యిట్లనియె నాత్మజ నీ వనినట్లు నెట్టినై
పనిచినదానఁ గాను బకువాతఁ బడ న్మనభీమసేనునిన్
గనుకలి బుద్ధిపూర్వకముగా నుపకారము నెంచి పంచితిన్
మనల ననుగ్రహించి దయ మంచినవిప్రునిరక్షణార్థ మై.

క. పుట్టినయప్పుడ కొండన్, మిట్టి పడెం బ్రేతినుండి మీతమ్ముఁడు దా
గుట్టయు నుగ్గయ్యెను నా, పట్టీ! బెగడకుము గాలిపట్టికి నింకన్.

శ్రీ

# భక్తచింతామణి.

శా. శ్రీ వక్షస్స్థలవాసియై యనిశమున్ * జెన్నారుచుండో యనన్
భావాతీతమనోహరాకృతియు నై * బల్కెంపు సొంపారఁ గా
సేవానందకరంబు గా నమృతసం * శ్లిష్టాంబుదంబో యనన్
సౌవర్ణాంబరధారివై యలరు కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. కారుణ్యాంబునిధీ! బుధార్చిత! మహా * కల్యాణమూర్తీ! పయః
పారావారమునందు శేషునిపయిం * బన్నుండి శ్రీభూసతుల్
చేరం బాదము లొత్త లోకముల ను * శ్రీ గల్గఁ గాఁ బ్రోతువో
శౌరీ! దీనశరణ్య! పాపహర! కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. ధ్యానం బే నొనరింతు నాంతరమునం * దాత్మైక్యయుక్తుండనై
దీనత్వం బెడఁ బాపి నిత్యమును నీ * దివ్యాంఘ్రులం జూపవే
మౌనీంద్రోత్తమమానసాబ్జనిలయా! * మానాథ! గోపాలకా!
జ్ఞానానందమయస్వరూప! హరి! కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. పాపారణ్యకుఠార! దైత్యహరణా! * పద్మాక్ష! విశ్వేశ! స
ద్రూపా! దేవ! పరాత్పరా! యనుచు నీ * రూపంబు భావింపుచున్
రేపున్మాపును సేవఁ జేయఁ దగుదా * రిం జేర్చి నన్ బ్రోవు మా
శాపాశంబులఁ బొందకుండఁగను కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. రారా నందకుమార! కంసహరణా! * రాధామనోవల్లభా!
రారా రత్నవిభూషణాంచితకరా! * రారా జగత్పాలకా!
నేరంబుం దిగనాడి సత్కరుణచే * నీదాసునిం గావరా
నారక్ష్యం బొనరింపు మంచు మను కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. కాళిందీనదియందు నుండెపుమహా * కాళింగుపై నృత్యశ
భ్రాళింజూపుచు గీతము ల్వలుకుచుం * దర్పంబు సంధిల్లఁగా
కేళిం దాండవ మాడి యాఘనిపరుం * గోపించి సుప్రేక్షించి త
న్నాగిప్రార్థనఁ జేసి ప్రోచితివి కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. మందారంబులఁ బొన్నలం బొగడలన్ * మానొందగోపాంగనల్
విందుల్ సేయుచు నిన్నుఁ గూడి మెలఁగన్ * విశ్వాసమేదంగ గో
విందా! మందను వీడిపోయి మధురన్ * వేంచేసియున్నావు నీ
చందం బింతయుఁ దెల్ల మాయెఁ గద కృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. నరదేవాసురసన్నుతాంఘ్రిజలజా! * నారాయణా! కేశవా!
వరదా! భక్తమనోహరా! నిరుపమా! పంకేరుహాక్షా! శుభా
కర! నీవాఁడను గాఁగఁ జూచి దయచేఁ * గాపాడుచున్ నాకు నీ
చరణాబ్జంబులు చూపు నిత్యముగఁ గృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. లలితం బౌతులసీదళంబులను మే * లౌ మల్లెలన్ మొల్లలన్
స్థలపద్మంబులఁ జాజులన్ విమలమం * దారంబులం గాంచనం
బులఁ గోరంటలఁ బారిజాతములనిన్ * బూజింతు నీపాదముల్
జలజాతాయతనేత్ర! చూపఁగదె కృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. బలుకెంపుల్ విలసిల్లు కంకణములున్ * బంగారపుం జేతలన్
లలితంబై నకిరీటముం గలిగి మే * లౌ కర్ణభూషాళియుం
గలయన్ వెల్గెడి కాంచనాంబరముతోఁ * గంజాక్ష! నిన్ జూడఁగా
జలజాతాప్తశతంబుఁ బోలుదువు కృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. మునిశార్దూలులు వారుచిత్తముల నం * పూర్ణాత్ములై నిన్నుఁ దా
ర నిశంబుం గొనియాడుచుం దలఁపుచున్ * స్వారాధనల్ సేయఁగా
వనవాసంబును గాయగూరలును సం * ప్రాప్తింపఁ గాఁ జేయునిన్
జనసం బాడిగఁ గొల్చునా కెటులో కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. భావాతీతుఁడ వాదిదేవుఁడవు నీ * పాదంబు లేవారికిన్
భావింపం దరమా విమూఢులు సదా * భావింతు నం చాసలన్
దేవా! దారుమయాదు లీ వనుచు * భ్రాంతిం జెంది యున్నారలి
చ్ఛావారాశిఁ దరించి కొల్చెదను కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. ముఖ్యంబై తనరారు నిన్నవలి స * మ్యగ్ఘాతులై దేహమే
ముఖ్యం బంచుఁ దలంచువారిగతి యే * మో తోఁపఁగాఁ బోదు నే
సఖ్యం బొల్లను వారితో నెపుడు సు * జ్ఞానాత్మ! లోకేశ! నీ
సఖ్యం బే మదిఁ గోరినాఁడ విను కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. బృందారణ్యములోన గోచయములం * బెంపొందఁ గాపాడుచున్
మందంబై మధురాయమాన మగుచున్ * మానాథ! నీవేణు వం
దందున్ మ్రోయఁగఁ జేయఁ గర్ణముల క * త్యానందమై గోపికా
సందోహంబులు నిన్నుఁ జేరుదురు కృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. అరుదై సుందరమై శుభాకరమునై * యానందకందంబునై
వరగోపీజనమోహజాలకరమై * వాత్సల్యముం జూపునీ
స్ఫురదిందీవరలోచనాంచితముఖాం * భోజంబు వేఁ జూపు నీ
చరణద్వంద్వసమర్చకుండఁ గద కృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. కమనీయోజ్జ్వలనీలమేఘరుచిరం * గన్పట్టునీమేను వి
భ్రమితం జేసెను కొమ్మలంగోయనఁగా * భర్మాంబరంబొప్పెనున్
విమలంబై తనరారు జగర్జనములై * పెంపొందు నీవాక్యముల్
సము లెవ్వారలు నీకు లేరరయఁ గృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. నీనామస్మరణంబుఁ బొనర్పఁగను నే * నీయర్చనల్ సేయఁగాఁ
గానం బెప్పుడుఁ జేయుచుం గొలువఁగాఁ * గన్నుల్ నిను జూడఁగా
వీనుల్ నీపదవర్ణనల్ విని సదా * విశ్వాత్ముఁ డౌనిన్ను సం
ధానంబున్ మదిఁ గల్గఁ జేయుమాకి! కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. ఘోరంబై కడుఁ దుస్సహంబగు మహా * కూపారసామ్యంబునై
పారం బేమియు లేనిదై విపులపా * పాటోపమై దైన్యమై
ధీరుల్ చేరనిదై సుఖానహమునై * దీపించుసంసారమే
సారం బంచుఁ దలంప నిన్ దలఁతుఁ గృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. వేదాంతాటవులం జరించుచు మహా * విద్యాఖ్యనాగేంద్రవి
చ్ఛేదం బొప్పఁగఁ జేయుజ్ఞాననిధులన్ * శీఘ్రంబుగాఁ బ్రోతువా
వాదంబే పరమార్థమంచుఁ గనునే * వారిం గనుంగొందునే
నాదాంతంబున నొప్పుచిన్మయుఁడ! కృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. సేవానందికరుండ! నీవని మదిన్ * సేవించునీశానుఁడున్
భావాతీతుఁడు నప్రమేయుఁడనుచున్ * భాషించు వేదంబులున్
దేవారాతులఁ ద్రుంతు నీవని జనుల్ * దేవాళియుం బల్కు నీ
నావాద్యాదుల సేవఁ జేసెదను గృ * ష్ణా! భక్తచింతామణీ!

శా. గంధేభేంద్రము కుయ్యిడంగ విని స * త్కారుణ్య మొప్పంగ స
ద్బంధుల్ మేలన నక్రముం దునిమియా * దాసోత్తముం గాచునీ
సింధూరారుణపాదపద్మముల నే * సేవింపుచున్ నిత్యమున్
సంధానంబును జేయఁ జేయు దయఁ గృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. పరమేశా! వరదా! ముకుంద! హరి! స * ద్భక్తార్తిహారీ! మురా
సురసంహార! రమేశ! మాధవ! మహా * శూరాగ్రణీ! కేశవా!
నరనారాయణరూప! శాంతగుణ! దాం * తా! సంతత శ్రీకరా!
కురరాహిత్యా! సదాత్మ! ముక్తికర! కృ * ష్ణా! భక్తచింతామణీ!

మ. వనితల్ గొందఱు నీకెలంచి యలఘు * ధ్యానంబు సంధిల్లఁగా
వినుతుల్ బాడుచు నుండ గోపికలతో * వేడ్కల్ దగం జేయుచున్
ఘనహాసం బొనరించుచునిన్నుఁ గనఁగాఁ * గన్నుల్ నెలంతుల్ నిన్నుం
జనునే సుందరమూర్తి నీవె కద కృ * ష్ణా! భక్తచింతామణీ!

"అమ్మా! ఇంతవఱకును నేను తండ్రిలేనిబాలుఁడను. ఇప్పుడు తల్లిలేనివానినిగాఁ గూడ చేయనిశ్చయించుకొంటివా? నీవులేని నాబ్రతుకెందులకు? నేనుగూడ నాత్మహత్య గావించుకొనియెదను."

"బిడ్డా! వివేకవంతుఁడవు. బుద్ధిమంతుఁడవు. మహర్షికడ నెన్నియో నీతులభ్యసించినాఁడవు. నేఁ జెప్పినదంతయును చక్కఁగా నాలోచింపుము. నీనిమిత్తమును, ముఖ్యముగా నానిమిత్తమును నేను చచ్చిపోయెదను. నీ వాత్మహత్య గావించుకొనఁగూడదు. ఏమనిన నీవొకచక్రవర్తివి. అంతరించిపోనున్న యొకమహావంశము నుద్ధరింప జన్మించిన వాఁడవు. ఆవంశమునకెల్ల నీవొక్కఁడవే యున్నాఁడవు. నేఁ జెప్పునది వినుము. నీవు ప్రధానమంత్రికడకేగి "నేను చంద్రసేనుఁడ"నని చెప్పుము. తక్కినదంతయు నాతఁడే నీకు నివేదించును."

తాను చేసిన యేర్పాట్లన్నిఁటినామె యాతనికెఱింగించెను. ఆమె తనమనస్సునింక మరల్చుకొనదనియు తప్పక ప్రాణములను వీడుననియు నాతనికి గట్టినమ్మకము గలిగెను. తల్లినివిడిచి యీలోకమున నిఁక తానొక్కఁడే యుండవలసివచ్చునని యాతనికిఁ దోఁచెను. అప్పుడు తనజీవితమెట్లుండునో యోచించుకొనఁదొడంగెను. ఇఁక నాతనిహృదయమునకు కుదురులేదు. అబ్బా! ఎంతకష్టము! చదువరీ! అప్పుడాతనిహృదయమునఁ దోఁచిన యోచనా పరంపరను వ్రాయఁబూనితినా ఎంతయో గ్రంథమగును. కథను సంక్షేపముగాఁ జెప్పదలఁచుకొనిన నానియమమును మీఱవెరచి యావిషయము నింతటితో వదలితిని.

"బిడ్డా! చిన్నతనమునుండియు నీదృష్టి న్యాయమునందే తగిలియుండుచున్నది. అందుచే చక్రవర్తివైనపుడు రాజ్యపాలనావిషయమున నీవెట్లు చరింపవలయునో చెప్పఁబనిలేదు. అయినను రెండుమాటలను చెప్పెదను వినుము. శత్రువులయెడ దయఁజూపుము. పూర్వులవలె గొప్పగబ్రదుకుము."

ఆమె మెల్లగ నూరకుండి నిద్రింపఁబోయెను. మరుసటిదినముదయమునకైనను ఆమె బ్రదుకదని భయపడి చంద్రసేనుఁడా రాత్రియంతయును మేల్కొని యామెను గాచుకొనియుండవలయునని నిశ్చయించుకొనియెను. కాని యానాఁడు సదా దుఃఖించుచుండుటచేఁ గలిగిన యాయాసమువలనను నిశ్చలమనస్కురాలగు తల్లియొక్క మనోబలమువలనను ఆతఁడట్లు చేయలేకపోయెను. ఆతనికంతలో నట్టె కునుకు పట్టెను. అర్ధరాత్రిసమయమువచ్చుటికాతనికొకధ్వని వినఁబడ నాతఁడులేచి చూచెను. గాని పక్కస్థానమున కన్పడి యిచ్చు

కొని క్రిందఁబడి యుండెను. గిజగిజతన్నుకొనుచు రక్తములో మునిఁగియున్న యామెను జూచి

“అమ్మా! అమ్మా! మొత్తముమీద నన్ను వంచించితివి, కదా! నిన్ను కాపాడఁగలనని నేననుకొంటినిగాని నా దురదృష్టమంతలో నాకు నిద్రను గలుగఁజేసెను. అమ్మా! నాయెడలఁగల ప్రేమ నెంతలో మరచితివి?

“మరచుటయా? లేదు. లేదు.” అని యామె కండ్లనీరు గ్రమ్మ ప్రత్యుత్తర మొసంగెను.

“నీహస్తములతో నాకు పట్టాభిషేకపరిణయోత్సవములు జరుపుచుండ చూచి యానందించుభాగ్యము నాకులేదా? మహర్షి యాశ్రమమునుండి వచ్చుచు మార్గమధ్యమునందీవిషయమాలోచనకురా, మాతండ్రిలేనందులకే యెంతయో చింతనొందితిని. ఇప్పుడు తల్లిదండ్రులులేని దిక్కుమాలినవానినిగాఁ గూడఁజేసి పోవుచున్నదానవా? అమ్మా!

“నేనును మీతండ్రియు నీవిషయమున నెన్నియో చేయవలయునని యూహించుకొంటిమి. కాని యాతుచ్ఛుఁడవి యన్నియు భంగమొనర్చినాఁడు.”

“తత్క్షణమే నేనేగి యాదుర్మార్గుని సంహరించెదను.”

“అట్లే చేయుము.” ఆమె భవిష్యము నెఱుంగదు. గాని పుత్రుని సామర్థ్యము మాత్రమెఱుంగును.

“చంద్రసేనా! దగ్గఱకురమ్ము. ఒక్కమారు ముద్దుపెట్టుకొననిమ్ము. బిడ్డా! ఏడువకుము. ఇది నన్ను చాలబాధించుచున్నది. ఈబాకును లాగివేయుము.”

“అమ్మా! ఈబాకుతో నేనుగూడ ప్రాణములను విడిచెదను.”

“అవివేకకార్యమును చేయుదువా? కుమారా! నామాటలను జ్ఞాపకముంచుకొనుము.”

చంద్రసేనుఁడు బాకు నూడఁదీయ నామెకు శ్రమయొక్కింత తగ్గెను.

“నన్నుఁగూడ మీతండ్రిగారి సమాధియందే ఖననము చేయింపుము. నీవంశమునకు కీర్తి వచ్చునటులఁ బ్రదుకుము.”

ఆమె కండ్లుమూసికొని ప్రాణములను విడిచెను. చంద్రసేనుఁడామెకై చాలశోకించెను. ఉదయమున చంద్రసేనుఁడనిన నసూయగల రక్షకభటులు కొందఱరుదెంచి హత్యఁజేసినవాఁడని నేరముమోపి యాతనిఁ బట్టుకొనిరి. కాని యిరుగుపొరుగుననున్న గొల్లవాండ్రు

నిజము దెల్పి వారిని పంపివేసిరి. ఆమెశవమును పూడ్చునప్పుడు చక్రవర్తి సమాధిని తెరువరాదని మరల నాతనికి శ్రమగలుగఁజేసిరి. చంద్రసేనుఁడామె చక్రవర్తినియని తెల్పి వారిని పొరఁదోలెను. కొన్నిదినములు గడచినపిమ్మట నాస్థలమును విడచి వెళ్ళవలయునని యూహించెను. తల్లికడ నతిప్రయత్నముపైని మొదట నప్పుడరణ్యవాసమునకై సెలవుఁ గైకొనుటయు, ఇప్పుడు ఆతల్లి నిక్కడ సమాధియందుంచి యేప్రయత్నము నక్కరలేకుండ పోవుచుండుటయు నాతనికి జ్ఞాపకమునకు వచ్చెను. ఇఁక దుఃఖమాగినదికాదు. అతికష్టముమీఁద వల్లభపురమునకుఁ బయనమయ్యెను.

## నాల్గవ ప్రకరణము.

### చక్రవర్తిత్వము.

చంద్రసేనుఁడు ప్రయాణమైన దినముననే అట వల్లభపురమునుండి ప్రధానామాత్యుఁడు తన పెద్దకుమారునితోఁగూడ విజయపురమునకు ప్రయాణమయ్యెను. రాణి మధుసూదని పదునొకొండు సంవత్సరములక్రిందట విజయపురముననున్న తల్లిగారియింటి కేగెననియు, ఇప్పటి కామెతనయుఁడు పదునొకండేండ్లవాఁడయి యుండవచ్చుననియు, విజయపురమున కేగి యుచితమర్యాదలతో నాతనిని రాజధానికి తీసికొనివచ్చి పట్టాభిషిక్తునిఁ గావింపవలయుననియుఁ దలంచి మంత్రి విజయపురమున కేగెను. కాని యచ్చోట నతని కద్భుతమగు వార్తలు విననయ్యెను. వృద్ధురాలగు రాణితల్లి యేడ్చుచు నిట్లనియెను.

"మధుసూదని యెప్పుడు నిటకు రాలేదు. ఆమె కనిష్టసోదరికిప్పుడు వివాహముఁ జేయనున్నారము. ఆపరిణయమున కామెను బిలుచుకొనివచ్చుటకై రావలెనని యత్నించుచుంటిమి. కమలవిజయుఁడు మనలనందఱ దుఃఖసముద్రమున ముంచిపోవ, మేమామె దుఃఖమునోదార్పవచ్చునప్పటికామె యాఱుమాసముల గర్భవతి. ఆమె యెక్కడ కేగెనో, ఎట్టికష్టముల ననుభవించుచుండెనో కదా! అయ్యో దైవమా! ఆమె వృత్తాంతమే మాకు తెలియదు."

ఇఁక భయము, సందేహము, అనుమానము వీనితోఁ బ్రయోజనము లేదని తలంచి యామెను వెదకుటకై ఆమె తలిదండ్రులు, అక్కచెల్లెండ్రు, సోదరుఁడు, మంత్రి, మంత్రికుమారుఁడును గలసి ప్రయాణముఁ జేయనారంభించిరి.

ఇట్లే వల్లభపురమును జేరునప్పటికి చంద్రసేనునకుఁగూడ నద్భుతమగువార్తలు కొన్ని వినవచ్చెను. చంద్రసేనుఁడు వల్లభపురమున నవమాత్యునియింటవిడిసెను. మంత్రి తెంపనకుమారుఁడు "మాతండ్రిగారు కొలఁదిదినములక్రిందటనే విజయపురమునకేగినారు. కమలవిజయమహారాజుగారి పినతండ్రికుమారుఁడు ఇంద్రసేనుఁడిప్పుడు రాజ్యమును పరిపాలించుచున్నాఁడు." అని చంద్రసేనునకు నివేదించెను. ఈకథనంతయును చంద్రసేనుఁడు మున్నె మహామునివలన వినియుండెను. రాణి వల్లభపురమును విడిచివెళ్ళిన మఱునాఁడు ఇంద్రసేనుఁడామెను పరామర్శచేయుటకని చెప్పి యక్కడకుఁబోయెను. కాని యాతనియుద్దేశము మాత్రమది కాదు. తనను పరిణయమాడుమని యామెకుబోధించి సమ్మతింపఁజేయవలయుననియు నందుమూలమున తనకు రాజ్యము లభించుననియు నాతని యుద్దేశము. కాని యాతఁడటకుఁ జేరునప్పటికామె యటలేదు. ఆసంగతినివిని మంత్రికడకు జని "రాణి, నీయొద్దనున్న తాళముచెవులన్నియుఁ నాకిమ్మనినది. ఆమె కుమారునకు యుక్తవయసు వచ్చువఱకును రాజ్యమును పరిపాలింపుచుండుమని నాకాజ్ఞయొసంగినది". అని చెప్పెను. మంత్రి యామాటలనునమ్మి తాళములన్నియు నాతనికొసంగెను.

చంద్రసేనుఁడానాఁడే మంత్రి తెంపనకుమారునిచే నింద్రసేనునకిట్లు వర్తమానమంపెను. "నాకు యుక్తవయసు వచ్చువఱకును రాజ్యమును పరిపాలించుచుండుటకై మాతల్లియాజ్ఞ యొసఁగినదని కపటపు వాక్యములను జెప్పి మంత్రిని వంచించి నాసింహాసన మాక్రమించితివి. అసత్యమాడి గర్హ్యము నొనర్చితివి. అసత్యమాడలేదని చెప్పినను నీవు రాజ్యము చేయఁదగినకాలము గడచిపోయినది. నేను చక్రవర్తికుమారుఁడను. నాపేరు చంద్రసేనుఁడు! నారాజ్యమును నాకప్పగించి యిటనుండి లేచిపొమ్ము." ఈవాక్యములను విని ఇంద్రసేనుఁడు మరల నిట్లు ప్రత్యుత్తరమంపెను.

"నాకాజ్ఞలనొసంగ సాహసించిన యీగర్వితుఁడెవ్వఁడు? శక్తికలదేని యుద్ధమునకు రమ్మనుము." ఇట్లు వర్తమానమంపెను. కాని యాతనికి లోపలభయమును కలవరమును గలుగఁ జొచ్చెను.

"రాణి వల్లభపురమును విడచునపుడు తన తనయుఁడు కొంతకాలమునకు రాజ్యమునకు వచ్చు"నని సైనికులతోఁగూడ చెప్పియుండెను. అందుచే సైన్యమంతయును కుమారప్రభుని రాకకు సంతసించి యాతనియెడ విధేయులై యాతనిపక్షము వహించిరి. ఇంద్రసేనునిపక్షమున నాతని స్వస్థానమునుండి వచ్చినవారు దక్క నిక సైనికులెవ్వరును

లేరు. యుద్ధమారంభమయ్యెను. కొంతసేపటివఱకును పదాతులు పోరాడిరి. వందలకొలఁది గతాసులైరి.

"ఇంద్రసేనా! వారు పోరాడనేల? ఆయుద్ధమాపుము. మన వివాదమును మనమే పోరాడి తీర్చుకొందము."

"నేనును నాసైన్యమునుగూడ యుద్ధమొనర్చెదము. నీవుమాత్రమిట్లు చేయరాదు. ఏమనిన నీసైన్యము నాసైన్యమే. కావున నీవొక్కఁడవే రణమొనర్చి సాధ్యమగునేని మమ్ముగెలిచి నీరాజ్యమును గైకొమ్ము."

"అది కేవలమన్యాయము. పిరికిపందలుగాని యిట్లనరు. అయినను నేనందులకంగీకరించితిని. కాని నీవొనర్చిన నేరమునకై నిష్కారణముగ పాపమీసైనికుల నేనేల వధింపవలయును?"

యజమానునివలెనే ఇంద్రసేనుని సైనికులుకూడ మూర్ఖపుపట్టుదలగలవారు. తమ ప్రభునికొఱకు సంతోషముతో రణమొనర్చెదమనిరి. అందుచే చంద్రసేనునకు వారిని సంహరింపక తప్పినదికాదు. వాడిగలిగిన యమ్ములును ఎన్నఁడును దప్పిపోని లక్ష్యజ్ఞానమును గలిగియుండుటచే చంద్రసేనుఁడతిసులభముగ వారినందఱఁ బరిమార్చెను. హతశేషులిఁక నొక్కింతకాలమటనుంటిమేని రణరంగమున బలియగుట నిక్కమనియెంచి వెనుకకు మరలిపోయిరి. "ఇఁక మనమిరువురము పోరుదము" అని శత్రువుతో చంద్రసేనుఁడనియెను. ఇద్దరును దలపడిరి. ఇంద్రసేనుఁడు రాజనీతిని విడిచి చంద్రసేనుఁడు సన్నద్ధుఁడు కాకముందే యొకబాణము నాతనిపై వేసి యకృత్యమొనర్చెను. అది యాతనివీపునకుఁ దగిలి పెద్దగాయమయ్యెను. రక్తమతివేగముగఁ బ్రవహించుచుండెను. సైనికులు గాయమునకు కట్టుకట్టుచుండిరి. అయినను శత్రువును సన్నద్ధుఁడవు గమ్మని హెచ్చరించి చంద్రసేనుఁడు ప్రథమబాణముచేతనే తనరాజ్యాపహర్త శిరమును డొల్లఁజేసెను.

మఱునాఁడు చంద్రసేనుఁడు మంత్రికుమారునితోఁగూడ విజయపురమునకుఁ బయనమయ్యెను. విజయపురమునుండి వెడలినవారును వీరును మార్గమధ్యమునఁ గలిసికొనిరి. వృద్ధులగుతాతయును అవ్వయును మనుమని ముద్దాడి గాఢాలింగన మొనర్చుకొనిరి. శత్రువునోడించి రాజ్యమును గైకొనినందులకు వారందఱమితానందము నొందిరి. చంద్రసేనుఁడు తనతల్లి మరణవృత్తాంతమును వల్లభపురమున వారికిఁ జెప్పెను. అందఱును కండ్లనీరువెట్టుకొని మిగుల విచారించిరి. ఆమె తల్లిదుఃఖమునకు మేరలేదు. కొందఱామె [illegible]

యుండవలసినది. పొరబాటుచేసినదనిరి. కొందఱు చంద్రసేనునిగూర్చి విచారించిరి. ఎట్లయినను తుదకందఱును ఆమహారాణిని జాలమెచ్చుకొనిరి. గర్వమును జెందిరి. ఆమఱుసటి నెలలో చంద్రసేనుని పట్టాభిషిక్తునిఁ గావించిరి.

ఒకసంవత్సరమునకు పిదప చంద్రసేనుఁడు తనసైన్యముతో నౌషర్వానునిపైకి దండువెడలెను. పండ్రెండేండ్ల బాలుఁడొకఁడు తనపై యుద్ధమునకు వచ్చుచున్నాఁడని విని పర్షియాప్రభువు చాలనాశ్చర్యపడి మొదటిదినమున తనసైన్యము నాతనిపైఁ బంపెను. చంద్రసేనుఁడు వారినందఱి నిమిషమాత్రమున జయించి పారద్రోలెను. నౌషర్వాన్ మఱింతయాశ్చర్యమునొంది యాతనికిట్లు సందేశమంపెను.

“మేమిఁక నెన్నఁడును మీరాజ్యముపైకి దండెత్తిరాము. మరియు మీస్త్రీలను మేమెన్నఁడునుగోరము. నాతనయను నీకిచ్చి పరిణయమొనర్చెదను. మనమిరువుము నింతటినుండి మైత్రిఁగలిగియుందము.” చంద్రసేనుఁడిట్లు ప్రత్యుత్తరమిచ్చెను.

“నాకిట్లు సందేశమంపుట కాతనికి సిగ్గువొడమలేదా? నాతో రణమొనర్పలేఁడు గనుకనే తనకుమార్తె నిచ్చెదనని వర్తమానమంపినాఁడు. ఇట్టి తుచ్ఛవంశమున జనియించిన కన్యను నేను పరిణయమయ్యెదననియే యాతఁడు తలంచెనా?”

ఈమాటలనువిని యాగ్రహపరవశుఁడై నౌషర్వాన్ స్వయముగ రణమున కరుదెంచెను.

“ఓవృద్ధుఁడా! నౌషర్వాన్! మాతల్లిదండ్రుల యకాలమరణమునకు నీవు కారకుఁడవు. నీకుమారుఁడు మాతల్లినిమిత్తమై రాకయుండెనేని మాతండ్రి యింకను జీవించియుండును. నీవైనను ఆమెను విడిచియుండినచో నామె తనప్రాణములఁ గోల్పోవదు.”

నౌషర్వానాకథను క్లుప్తముగ విని తానుచేసినదానికై చాలగచింతించెను.

“వయసుచెల్లిన యవివేకివగు నీవుకూడ నామెనిమిత్తము వెదుక నారంభించితివి. ఆమె నీమఁడగు నీతనయుని సంహరించినది. అట్టినీమనికిఁ దండ్రివైన నీమఁడవగు నిన్ను బరిమార్ప నేనరుదెంచితిని. శక్తియున్నఁ గాచికొనుము.”

ఇట్లు చెప్పుచు నాక్షణమ యొక మృత్యుశరమును వైచి యాతనిప్రాణములఁ బొరిగొనియెను. నౌషర్వానునిరాణి ఘోషాను బరిత్యజించి యేడ్చుచు రణరంగమున కరుదెంచి చంద్రసేనునిట్లు వేఁడుకొనియెను.

“మహారాజా! అవివేకులై నాతనయుఁడును నాభర్తయును వారియెడ దుర్మార్గముగఁబ్రవర్తించి యందులకుఁ దగినఫల మనుభవించిరి. నాకు చాలమందిపిల్లలున్నారు. మీరెయెడ ననుగ్రహముంచి పదేండ్లపసిబాలుఁడగు నా పెద్దపిల్లవానిని ప్రాణములతో మన నిమ్ము. గొప్పగబ్రదికినవారము. దైన్యమనుభవింపఁజాలము. కావున మారాజ్యమును గూడ నాకుమారునకిచ్చి రక్షింపుమని వేఁడుకొనుచున్నదానను”

చంద్రసేనుఁడు నౌషర్వానుని వధించి పగదీర్చుకొనవలయునని వచ్చినవాఁడే గాని, వానిరాజ్యము నాక్రమించుకొనుటకుగాని, వాని పుత్త్ర మిత్రాదులను చంపుటకు గాని వచ్చినవాఁడుకాఁడు. చంద్రసేనుని మనోరథమీడేరెనుగాని యాతనిహృదయమున సంతోషముదయింపలేదు. రాణి మధుసూదని యిప్పుడుండిన నెట్లుండునో? ఆమెకీవార్త యెట్లయినఁ దెలియునా?

చంద్రసేనుఁడొక కొన్నిదినములాపట్టణముననుండి పర్షియాదేశమున కాబాలుని పట్టాభిషిక్తునిఁ గావించి యాతనిని తనసామంతులలో నొకనిఁగాఁజేసికొని తనయధికారము నంగీకరించినందుల కేఁటేట నింత కప్పము తనకుఁ గట్టుచుండుమని యుత్తరువొసంగెను. చంద్రసేనుని విజయమునకందఱు నాతని వేవిధములఁ గొనియాడిరి. శత్రువులు గూడ నాతనిదయార్ద్రబుద్ధికి మెచ్చికొని యభినందించిరి. చంద్రసేనుఁడన్న నెంతయో ప్రేమఁ గలిగియున్న ముఖ్యామాత్యుఁడాతని కృత్యములకెంతయో సంతసించెను. జయజయధ్వనులతో సుఖముగఁ చంద్రసేనుఁడు వల్లభపురమునకు విచ్చేసెను.

## ఐదవప్రకరణము.

### మోహనకుమారునితో స్నేహము.

పదుమూఁడవయేట నొకనాఁడు చంద్రసేనుఁడు వేఁటకై యరణ్యమునకేగెను. అటనొక రాజపుత్త్రుఁడొకలేడిని వేఁటాడుచుండఁగని యతిత్వరితముగ నాతనికడకుఁ బరువెత్తి లేడిని జంపుటకై బాణమును విడువసిద్ధముగనున్న యాతనిహస్తమును బట్టుకొనియెను. రాజపుత్త్రుఁడాగ్రహముతో వెనుకకుఁ దిరిగెను. కాని యాతఁడు నొకరాజకుమారునివలె గన్పట్టుచుండుటఁజూచి యాశ్చర్యముతోఁ నిట్లనియెను.

"రాజపుత్రా! మృగమును గొట్టుటకై సమ్మోహనాస్త్రము నేల పట్టుకొంటివి?"

"మిత్రమా! ఈసాధుజంతువును జంపుట పాడిగాదు."

"నీవెవడవు?"

"నా పేరు చంద్రసేనుఁడు. నేను వల్లభపురచక్రవర్తిని."

రాజపుత్రస్థానరాజ్యమునకు వల్లభపురము రాజధాని. అందుచే నారాజ్యమును పరిపాలించు ప్రభువును వల్లభపురచక్రవర్తియని పిలుచుచుందురు. తనకంటె చిన్నవాఁడైనను చక్రవర్తి కావున యాతఁడు చెప్పినదానియెడ ననాదరము సేయరాదని రాజపుత్త్రుఁడనుకొనియెను.

"మీరెవరు?"

"నా పేరు మోహనకుమారుఁడు. ఇంద్రప్రస్థచక్రవర్తి పెద్దకుమారుఁడను."

ఇప్పుడు డిల్లీయుండిన ప్రదేశముననే పూర్వమింద్రప్రస్థపట్టణముండెడిది. అది వంగదేశమునకు రాజధాని. ఆరాజ్యమును పాలించురాజును ఇంద్రప్రస్థసార్వభౌముఁడని పిలుచుచుందురు. మోహనకుమారుఁడెఱుఁగకపోయినను పూర్వచారిత్రములనుబట్టి యీరెండుకుటుంబములును వివాహసంబంధబాంధవ్యములను గలిగియుండెడివారని చంద్రసేనుఁడెఱుంగును.

"మిత్రమా! ఈసాధుజంతువును నిష్కారణముగ నేలహింసింపఁ జూచెదవు? ఇంతకంటె వానినిబట్టుకొని వానితో విలాసముగ వాడుకొనరాదా?"

"వేఁటగాని వేఁటయభ్యాసముకొఱకును, వినోదార్థమును రాజపుత్రులు వాటిని జంపుచుందురు."

"మనవారట్లు చేయుచుందురు నిజమే. కాని యది కేవలము క్రూరకృత్యము. యౌవనములోఁ జేయునట్టి క్రూరకృత్యములకు ఫలితముగ వయసు ముదిరిన పిమ్మట మరణకాలమున నెంతయో బాధనొందుచుందుము. రణరంగమున వాడికత్తులచే ముక్కలుముక్కలుగ ఖండింపఁబడుచుందుము."

"అట్లయిన మనము వేఁటను విడువవలయునా?"

"విడువగలిగితిమేని యవశ్యము విడువవలయును. అట్లు చేయనేరమేని పెద్దపులి మొదలగు క్రూరమృగములను వేఁటాడవచ్చును."

600 008.

# రాజపుత్త్ర విజయము.

## ద్వితీయాంకము.

### ద్వితీయరంగము—గంగానదీపరిసరారణ్యము.

[జహారుడ్డీన్, సహారుడ్డీన్ ప్రవేశించుచున్నారు.]

జహా—ఆమె గౌతముని భార్యయేనా?

సహారు—చిత్తము.

జహా—ఆమె యిప్పు డిటకేల వచ్చినది?

సహా—స్నానార్థము.

జహా—ఆమెతోఁ గూడ వచ్చినవారెవరు?

సహా—ఆమెకుమారితయుఁ, బరిచారికలును.

జహా—భటులెవ్వరును లేరా?

సహా—కొలఁదిమంది పరిచారికలు మాత్రమే కలరు.

జహా—శూరుఁడగు రాజపుత్త్రుఁడొక్కఁడేని యుండెనా?

సహా—ఒక్కఁడును లేఁడు.

జహా—ఇంతనిర్భయముగ నంతఃపురస్త్రీ లీయరణ్యమునకు రానెట్లు సాహసించిరి?

సహా—అవక్రపరాక్రమశాలియగు గౌతముని పేరు చెప్పిన గుఱ్ఱములు నీరుఁద్రావవు. క్రూరమృగములు పొదలనుండి యివ్వలకు రావు. శత్రుదేహములు కంపమొందకుండ నుండఁజాలవు. ఇఁక నిర్భయముఁగాక వారికేమి? ప్రతిపర్వతిథినాఁడును వారిట్లే స్నానమునకై గంగకేతెంచుచుందురఁట.

జహా—ఇదివఱకెన్నఁడు నీమాట నాతోడఁ జెప్పవైతివి.

సహా—పూర్వము నాకుమాత్రము సర్వమును దెలియునా? ఎవరెవరు వచ్చెదరో ఎప్పుడరుదెంచెదరో నేనే మెఱుంగుదు? ఇప్పుడు కండ్లారఁ జూచుటచే స్పష్టమయినది.

(తనలో) గౌతమరాజాధమా! ఎవని కేని చేసినఫలమనుభవింపక తీరదుసుమా! నేఁడు

నాపగఁ దీర్చుకొను చున్నాఁడను. ఆనాఁడు నిష్కారణము నన్నవమానించితివి. అందులకు ఫలితమనుభవించుచున్నాఁడవు. (ప్రకాశముగ) ఏలికయభీష్టము నెరవేరినది.

జహ—నీవంటివాని సహాయమలవడినప్పుడు అభీష్టములకేమికొఱఁత. నేనును స్వామికార్యనిర్వాహకుండనుగాఁగలను. నీవీచీకఁటిలో వారినెట్లెఱుంగఁ గలిగితివి?

సహ—వారిసంభాషణచేతనే వారినెఱింగితిని. వారికిఁ గనఁబడకుండఁ గొంతదూరమునుండి వారివెనుకనే వచ్చుచుండి వారియుదంతముఁ దెలిసికొంటిని.

జహ—వారాడుకొనిన వానిలో శత్రుజయోపాయసూచకములగు వాక్యములేమైనను న్నవా?

సహ—అట్టివేమియును లేవుకాని యిటశత్రువులుదాగికొనియున్నట్లువారెఱుంగుదురనియు, గౌతముని యాజ్ఞలేకయే వారిట కరుదెంచిరనియు మాత్రము నేనాసంభాషణనుబట్టి యూహించితిని. మనయీమాటలకేమి? కర్తవ్యమును విచారింపుఁడు.

జహ—కర్తవ్యమునకేమి యున్నది? మనము వారినిఁబట్టి బంధించి చెఱఁగొనిపోవుటయే.

సహ—వారినబలలని దలంపకుఁడు. వారు వీరనారులు. సమయమువచ్చిన వైరిపుంజములఁ బలిఁగొను కాళికాదేవతలు. ఆకార్యము మనయిరువురిచే నగునా?

జహ—మనసైనికులలో పేరుపడిన కొందరు శూరులిప్పుడిటకు వత్తురు.

సహ—ఆయేర్పాట్లను గావించియే వచ్చితిరా?

(తెరలో) బిడ్డా! ప్రభాతసమయంబైనది.

జహ—ఇదిగో! వారును ఈవైపునకే వచ్చుచున్నారు.

సహ—(ఆలకించుచున్నాఁడు.)

(తెరలో)

చ. కొలకొలమంచుఁ గూండ్లఁ దమ ♦ కూరిమిబిడ్డలనుంచి మిన్ననం
బిలబిలబార్లుకట్టుకొని ♦ మేతలకేగెడు పక్షిజాతముల్
జలజలరాలు పుష్పములుఁ ♦ జల్లఁగవీచెడి పిల్లగాడ్పులున్
వెలవెలఁబారు దిక్కులును ♦ వేడ్కనొసంగుఁ బ్రభాతవేళలన్.

అమ్మా! తానదియున్ట్లి

తే. గీ. శీతగిరియందు జన్మించి ♦ ఖ్యాతిమీఱ
భరతఖండంబులోపల ♦ వ్యాప్తినొంది
పాడిపంటలు వాణిజ్య ♦ వసతినొసఁగి
ప్రజలఁ బోషింపుచున్నది ♦ బహువిధముల.

(తెరలో) బిడ్డా! కృత్తిక యస్తమించుచున్నది. మనమిఁక దడయరాదు. ఇదిగో నీళ్లుపోయి యవగాహనముచేసి వత్తమురమ్మా.

సహ—స్నానములఁజేసి వారిక్కడకు వత్తురని తోఁచుచున్నది. మన సైనికులింకను రాలేదేమి?

జహ—వచ్చుచుందురు.

[సైనికులు ప్రవేశించుచున్నారు.]

సహ—(మెల్లగా) ఆస్త్రీలీప్రక్కనే నదిలో స్నానములు చేయుచున్నారు. పట్టణాభిముఖులై యీమార్గముననే యిప్పుడేరాఁగలరు. మనమందఱమీచుట్టుప్రక్కలనే దాగియుండి వారీవృక్షములకడకువచ్చునప్పటి కొక్కమాఱుగఁ జుట్టారి యరికట్టవలయును.

సైనిక—ప్రభూ! చిత్తము. (అందఱును దలయొకప్రక్క కేగుచున్నారు.)

(తెరలో)

బిడ్డా!

తే. గీ. జలధరంబుల వెలువడి ♦ వెలుఁగుచుండు
జలజమిత్రుని బింబంబు ♦ సరణినిపుడు
కలుషసంహారకారిణి ♦ గంగయందు
జలకమాడుట నాత్మయు ♦ స్వచ్ఛమయ్యె.

సహ—సమయమైనది. సిద్ధముగ నుండవలయు.

(తెరలో)

అమ్మా! ఈమార్గమున పోవుదము రండు.

మంచిది. పద.

[భవాని హేమలత పరిచారికలు ప్రవేశించుచున్నారు.]

హేమ—అమ్మా! చుట్టుతో ప్రయను వచ్చుటచేత నీనాఁడు కొంచెము కాలమతిక్రమి

మించినది. (అటునిటుపరికించి) ఉదయించుచున్న లోకబాంధవుని లేతకిరణములు ప్రసరించుచుండుటచే నీవన మెంత మనోహరముగ నున్నదో చూడుము.

తే. గీ. భువిని దినరాజు కొలువుండఁ ♦ బోవుననుచుఁ
గాలపురుషుండు వేడ్కనా ♦ యోలగంబు
సహాహా! సింగారమొనరింప ♦ నందుమేటి
తలముఁగానొప్పనివ్వన ♦ స్థలముఁ గంటె?

మహమ్మదీయులు——నిలువుఁడు. ఆగుఁడు. (అనికేకలువేయుచు చుట్టుముట్టి) ఎక్కడకు పోయెదరు? మేముమిమ్ము చెఱఁగొన్నారము.

(స్త్రీలు తమయొడ్డాణములయందమర్పఁబడియున్న కత్తులనుదీయుచున్నారు)

భవాని——ఓరీ బాలిశాధములారా! మీరా మమ్ముచెఱఁగొనువారు. (హేమలత వంకఁదిరిగి) బిడ్డా! ఆయుధపాణివైతివా? (వైరులవంకఁదిరిగి) ఓరీ నీచులారా! ఇదేటిమగతనము?

చ. మగటిమిఁబాసి శత్రువుల ♦ మార్కొనఁజాలక పాఱిపోయి యిం
దగపడకుండఁడాగి యస ♦ హాయతఁదీర్ఘములాడి వచ్చునీ
మగువలఁబట్టఁబోలుటది ♦ మాన్యమొ?పౌరుషమో?సుధర్మమో?
తగుదుమటంచు వచ్చిరిది ♦ దారుణమౌఁ గదసిగ్గుఁ జెందుఁడీ.

మహ——వీరిమాటలకేమి. పట్టుకొనుఁడు. పట్టుకొనుఁడు.

(స్త్రీలు నాల్గుప్రక్కలకునుఁదిరిగి కత్తులనుఁద్రిప్పుచు స్వసంరక్షణముఁజేసికొనుచున్నారు.)

భవా——ఛీ. ఛీ. మ్లేచ్ఛులారా! మమ్ముంటరాకుఁడు. ఓరీ! నరాధములారా! అబలలమని యెంచకుఁడు. ఈశరీరమునఁ బ్రవహించుచున్నది యార్యరక్తమని యెఱుంగుఁడు. ఈదేహమున జీవమున్నంతవఱకు మమ్ముఁ జెనకఁ జాలరు

సీ. మహిషాసురాదుల ♦ మర్దింపదే నాఁడు
అమరులాహాయన ♦ నాదిశక్తి
వనచరునగ్ని కిం ♦ ధనముసేయదె నాఁడు
నరపతివర్తె సల ♦ ప్రభునిపత్ని

ధూర్తపుత్త్రికుసిరూపు ♦ మాపదేయూనాఁడు
జగతీభరముమాన్ప ♦ సత్యభామ
శత్రుసైన్యంబుల ♦ సమయింపదేనాఁడు
పృథ్వీశ్వరునినవ ♦ ప్రియవధూటి

తే. గీ. అటులైె మీరును మావల్ల ♦ నడఁగఁగలరు
తలఁపఁబోకుఁడీ మమ్మున ♦ బలలఁటంచుఁ
బ్రాణమున్నంతకాలమీ ♦ మానవతులు
వైరులకుఁజిక్కి పందలై ♦ బ్రతుకఁ గలరె?

హేమ—అమ్మా! వీరు మాటలచేఁ బోవువారుకారు.

జహ—ఏమి యీపౌరుషము. జలాల్! ఊరకున్నకొలఁది నోటికివచ్చినట్లెల్ల మాటలాడుచున్నారు. చూడుము. సుందరీమణులారా! మీవచోమాధుర్యమును తనివిఁదీఱఁ గ్రోల నింతఁదనుక మాటలాడనిచ్చితిమికాని వేఱుకాదు.

(తెరలో)

సోదరా! ఏమియాధ్వని? అబలలకంఠధ్వనియా! సహజమగు మధురస్వరమును వీడిగంభీరముగా మాటలాడుచున్నారేల? ఏదేని కీడుమూడలేదుకదా! ఆలకింపుము.

భవా—బిడ్డా! ఈవైరివధాకార్యమును మనచేతులతోడనే చేయవలయునా?

చ. అరిమదగర్వభంజనుఁడు ♦ నార్యహితైకపథానువర్తియై
వరలెడు భారతీయుఁడిటఁ ♦ బాణిఁగృపాణి ధరించి వైరులం
బొరిఁగొనకుండఁజేయుటులు ♦ పోరఁగనొక్కరుఁడుండఁడేని యి
త్తరుణమునందు మేమెయసిఁ ♦ దాలిచికూల్చెద మీపఠానులన్.

(తెరలో) సోదరా! ఎవరోస్త్రీలు తురుష్కాధముల పాలఁబడనున్నవారు. అభయపాణినై శీఘ్రముగ రమ్ము.

(అభయచందు, నిర్భయచందు ప్రవేశించుచున్నారు.)

అభ—ఓరీపఠానుసంశజుడ బాగున్నలారా! నిలుఁడు.

జహ—శేఖాన్! ఎవరో రాజపుత్త్రయువకులు వచ్చుచున్నారు. అందఱొక్క పక్కకుఁ జేరుఁడు. యుద్ధసన్నద్ధులుకండు.

(పఠానులొకవంకకు వచ్చుచున్నారు)

(భవాని హేమలత పరిచారికలొకవంక కేగుచున్నారు.)

అభ—

మత్త. మానుషాధములార మీరలు ♦ మానినీమణులన్ వెసన్
మానభంగము సేయఁజూతురె? ♦ మంచిచెడ్డలెఱుంగరే?
మేనఁబ్రాణము లుండఁగోరిన ♦ మించుబోఁడుల వీడుఁడీ
ప్రాణిహింసలఁ జంపువారము ♦ పోయఁడీయటుఁగానిచోన్.

హేమ—చెలీ! ఈమహాపురుషు లెవ్వరో?

చెలి—మనల రక్షింప నేగుదెంచిన దేవదూతలు.

హేమ—వీరలఁగడ తేర్పనరుదెంచిన కాలదూతలు.

జహ—ఓరీ! బాలకులారా! పడుచుతనఁపుగర్వముచే గన్నుఁగానక మాటలాడుచున్నారు. నిష్కారణమ ఏల మీయసురులం గోల్పోయెదరు? పొండు. మీదారిని మీరుపొండు.

నిర్భ—ఓరీ! తుచ్ఛుఁడా! ఇది యంతయు మాయెడఁ జూపుకనికరమేనా? ఎదిరించి పోరువీరునియెడ కనికరమును యసహాయురాండ్రగు నబలలయెడ పౌరుషమును జూపునారా పఠానులు? ఔరా! పౌరుషము!

చ. శునకము నిర్జనాలయముఁ ♦ జొచ్చినకైవడి నుచ్చనీచముల్
మనమునఁ బాటిసేయక య ♦ మానుషలీలఁబరాంగనాతతిం
గనియసహాయలంచెఱఁగి ♦ గాసిలఁజేయఁగఁ గూడునే? యిసీ
వనితలఁ దాకుటేఘనమ? ♦ పౌరుషముండిన నోర్చుఁడీ మమున్.

ది—పఠానులపౌరుష మెప్పుడును చవిజూడలేదా!

భ—రాజపుత్త్రులారా!

తే. గీ. పరహితముఁ గోరి వితుతురు ♦ ప్రాణమైన
రాజపుత్త్రిలు కాన న ♦ రాతిమర్మ

దాంధకారంబుఁ బోఁదోలి • యవనిమీఁద
నిత్యమగునట్టి సత్కీర్తి • నిలిపికొనుఁడి.

అభ—పిటికెపందలారా! ఊరక చూచుచుండెదరేల! శక్తియున్న చేతిబలముఁ జూపుఁడు. లేకున్న పిక్కబలముఁ జూపుఁడు.

జ—సైనికులారా! ఈసుందరీమణులతోఁ గాన్కగాఁ నేఁడీరాజపుత్త్రుల మస్తకముల మనప్రభువున కర్పింపవలయును.

(ఇరువురును గలిసి కత్తులఁద్రిప్పుచుఁ దెరలోనికేగుచున్నారు.)

(భవాని హేమలతలుకూడ ఆయుధములతోఁ బోఁబోవుచున్నారు.)

అ—(భవానివంకఁ దిరిగి) అమ్మా! మీరేలవచ్చెదరు? స్త్రీసహాయమును గొంటిమను నపకీర్తిని రానీయక మమ్మనుగ్రహింపుఁడు. ఈవృక్షచ్ఛాయనుండి మావినోదములఁ బరికింపుచుండుఁడు.

భ—కుమారులారా! మీకు జయమగుఁగాక!

హే—(తనలో) ఈతేజోరాశి యెవ్వఁడైయుండును? సుగుణఖని.

(తెరలో) ఒక్కమారుగ జుట్టుముట్టుఁడు. మట్టుపెట్టుఁడు.

(స్త్రీలు తెరవంకఁ జూచుచున్నారు.)

హే—అమ్మా! అదిగో! అనీచుఁడొకఁడు గడతేరినాఁడు.

భ—ఒక్కరననేల? వైరులందఱును మడియువారే.

హేమ—చెలీ! ఆపరాక్రమశాలి యుద్ధమునఁ గడునేర్పరినుమా!

భవా—జయము. జయము. ఈతురుష్కులకు నాయకుఁడు గాబోలు ఆతఁడదిగో నేలఁగూలినాఁడు.

కేసరి—ఆయిరువురిలో నేపురుషుఁడు?

హేమ—తెలియుట లేదా! మనల నిక్కడకుండఁ బంచిన యాశూరాగ్రగణ్యుఁడే.

భవాని—ముగ్గురు. అదిగో నలుగురైనారు ఇఁక నెంత! జయమగుఁగాక.

(తెరలో) దీన్. దీన్. ఒక్కసారిగ నాతనిఁ జుట్టుముట్టుఁడు.

కేసరి—అయ్యో! తురుష్కులందఱాతనిఁ జుట్టుముట్టుచున్నారు.

హేమ—అగ్నికిఁ జెదలంటవు.

భవాని.—మేలు! కుమారా! మేలు! నీయుపాయము వర్ణనీయము. చక్కఁగఁ దాటితివి.

కేసరి—ఆరెండవపురుషుఁడు గూడ పరాక్రమవంతుఁడే.

హేమ—ఔను. కాని యింత నేర్పరి కాఁడు. ఈవీరాగ్రగణ్యునియుక్తియు శక్తియు నేర్పును శ్లాఘనీయములు.

భవాని—(తొందరతో) కాచికొనుము. వెనుకనుండి యెవ్వఁడో వచ్చుచున్నాఁడు.

కేసరి—(భవాని మామచున్నవంకఁ జూచి) అయ్యో! అయ్యో! హా! భగవానుఁడా!

భవాని—హా! బాలకా!

(తెరలో) కలకలము. జయము. జయము.

హేమ—ఏమది! ఏమది!

కేసరి—అయ్యో! ఎవఁడో తురుష్కుఁడు వెనుకనుండివచ్చి ఆరెండవపురుషుని వధించినాఁడు.

భవాని—అన్యాయ యుద్ధము.

హేమ—ఎంతదారుణ మెంతదారుణము?

(తెరలో) హా! సోదరా! నిర్భయచందూ! నన్ను వీఁడిపోయితివా?

భవాని—కుమారా! నానిమిత్తమున నీకిట్టి దుర్దశ వాటిల్లెనా?

(తెరలో) సోదరా! వీరస్వర్గము ననుభవింప నేగుచున్నాఁడవా? హతశేషుల నిశ్శేషముగఁ బరిమార్చి పగఁదీర్చికొని ఈనారీరత్నముల నీయాపదనుండి యుద్ధరించి నేను నిదె నీతో వచ్చుచున్నాఁడను.

భవాని—వివేకనిధీ! ధైర్యమువహింపుము. దేహములస్థిరంబులు. ఎప్పటికైనను మరణము తప్పదు. రణమరణమే మనము కోరఁదగినది.

(ఆత్రముతో)

హేమ—సోదరవియోగజనితవిచారానల దందహ్యమానహృదయుఁడై యొంటరిగనున్న యాసుకుమారమూర్తి కేమేని యాపద వాటిల్లదుకదా! నేనేగి సహాయమొనరింతునా?

యుండు ఘోరకృత్యపుంజములు పొడకట్టకమానవు. అయ్యో! ఎట్టి మహాధనికుల శిరములడంచి యందలి వజ్రవైడూర్యాది వివిధరత్నఖచితాలంకారములుహరించిరోకదా! ఏదూరదేశములనుండి యేగుదెంచినయాత్రికుల దారులుగొట్టి యగణనాతీతములైన బంగరునాణెములం గొల్లగొనిరోకదా! ఎట్టిసుందరీమణులం గాళికిం బలియొసంగి నిలువుదోపులు కైవసముచేసికొనిరోగదా! ఆహా ఈయరాజకము! మయూరసింహాసనాధిష్ఠుండేమిచేయుచుండెనో? రక్షకభటానీకము నేత్రముల, గంతలు కట్టుకొనియుండిరా? శిక్షాధికారు లమితవేతనములయారగింపున వలయాకారమువహించిన బొజ్జల నిమురుకొనుచు, మైమరచియుండిరా? సామంతరాజులు వారివారినాట్యగీతంబుల నోలలాడుచు స్వధర్మముంగాంచకయుండిరా? దీనజనావన పరతంత్రిత ఘోరకిరాతరాక్షసాది మానవశత్రుల రహస్యస్థానములరయు శూరాగ్రేసరులు కరవయ్యెనా? సింహుని మనంబిట్టి తలపోతలం నిద్రంగొంది మైమరచెను. అంతలోం దెల్విం గాంచి యయ్యమూల్యధనలక్ష్మికై వసమైయున్న యాటవికుండు తనకు కింకరుండయ్యెననియు, దేశోపయోగములైన ఘనకార్యముల నాద్రవ్యము తానుపయుక్తపఱచవచ్చుననియు సంతుష్టినొందెను. సింహుని మనఃకల్లోలిని యిట్టిభావవీచీపరంపరలం జలించుచుండె. స్వప్నగతునివలె, గలవరమందసాగె.

ఆటవికుండు పలుకరింప కంపితాంగుడై కరతలమున ఖడ్గముబిగియంబట్టి మెదలెసి, నూత్నసేవకుని నూతగొని సోపానములెక్కుచు ధనాగారమువెలువడి "ఓయీ! ఈయమితద్రవ్యమింత స్వల్పసంఖ్యగల నీదు సహచరులెట్లు కూడంబెట్టంగలిగిరి?" అని ప్రశ్నించెను. ఆగుహాంతరమందిరమును రహస్యధనాగారమును నిర్మించుకొని గ్రామములం గొల్లంగొని ధనముగూర్చిన మూక రాజభటులబారిపడి పోరి నిహతులైరనియు, నాటియుదయమున బాణహతిచే నిహతులైనవారు మాత్రమె రాజభటులబారినుండి తప్పిం

చుకొనిన హతశేషులనియు, నాటవికుఁడు తెలిపి రాజపుత్రుల సందేహ నివృత్తులుగ నొనర్చెను. సింహులకు వనచరునియెడల నమ్మకముగలిగి వానిహస్తబంధమెడలించిరి. సాహససింహుఁడు వానినామమరయ తన పూర్వనామమెయ్యదియైనను చండదాసుఁడని తనసహచరులు పిలుచుచు వచ్చిరని దెలిపి వారినిరువురమరల ధనాగారమునకుఁ గొనిపోయి యా విత్తమంతయు తమపాలుజేసికొన వారిఁ బ్రార్థించెను. రాజపుత్త్రులు చండదాసునితోఁ జెలిమికొడఁబడిరి. చండదాసుఁడును గుహాముఖంబుల నలవడి యున్న శిలాకవాటములు మూయుచు దెరువను కీలువగలెఱిఁగింప రాజపుత్త్రులఁ గొంపోయెను.

జెప్పి ప్రాణభీతిఁ దొలఁగించిరి.

ఔషధప్రభావమున వనచరుని బాధ యుపశమిల్లెను. లేచి చరియింప వానికి మరల శక్తి గలిగెను. మనస్సంక్షోభము చల్లారెను. కుసుమమంజరియెడఁ దనసహచరులతోఁ గూడి తా నొనరించిన యపరాధమునకు సింహళుల చిత్తముల దీర్ఘక్రోధము జనింపలేదను మనోనిశ్చయము పొడుకొనియె. సింహళులయెడఁ వానికిఁగల శత్రుభావ మడఁగంటె ప్రాణదాన మొసంగిరను విశ్వాసము మొలకలెత్తెను. తన సహచరులందఱు గతింపుటచే వేరవలంబముఁ గానక సింహళులయెడకే వాని యాశలల్లుకొనఁబొచ్చె. వేయేల! సింహళులసేవయే తన కీభువి నాధారభూతమని యాతఁడు నిశ్చయించె. రాజపుత్త్రులకు మాత్రము వానియెడ సంశయభావము వీడలేదు. పలాయితుఁడైన రెండవకిరాతుఁడు సెలయేటినీరు ద్రావఁబోయి శరక్షతవేదనఁ బట్టఁజాలక బాణమూడఁబెఱికికొని మృతిజెందెనని కిరాతుఁడు వారికి నమ్మఁబలికి సాక్ష్యముగ వాని మృతకళేబరముఁ జూపించెను. తన సహచరులందఱు యమపురి కరిగిరనియు, గుంపునకెల్ల తానొక్కఁడే హతశేషుఁడనియు, తనజీవనమిఁక తనకుఁ బ్రాణరక్షణ మొసంగిన రాజపుత్త్రుల పాదసేవయందుఁ గడపెదననియు, దనశిరమున హస్తములుంచికొని ప్రమాణముఁ జేసెను. సేవకునిగ నంగీకరింప సింహళుల పాదములఁ బడి వారి యంగీకారము వడసి సంతుష్టహృదయుఁడయ్యెను. పర్వతము వెలువడి మరల పూర్వవనముఁ బ్రవేశించుమార్గముఁ జూపుమని రాజపుత్త్రులు తమయభిమతముఁ దెలుప, వాఁ డేగుదెంచిన గుహాంతరద్వారముతప్ప నాపర్వతగహనమున వేఱొండుమార్గము లేదని వాఁడెంతఁజెప్పినను, సింహళులు వానిపలుకుల విశ్వసింపక నదీతటంబునకేగియు వృక్షముల గమి యెడమిచ్చిన స్థలముల కెల్ల నరిగి యరసియు, మార్గముఁ గాంచరైరి.

ఒంటుచేయు నదిలేక జాగరూకత విడువక ఖడ్గములఁ జేతఁ బూని తమ నూతనసేవకునివెంట మరల గుహాద్వారముఁ జేరిరి. ఆటవికుఁడు తమ్ము నెట్టిమోసమున నింపునో యను సంశయమున గుహాంతరముఁ బ్రవేశింపరైరి. వారిసంశయభయభావంబులు సేవకుఁడు కనిపెట్టి, సాహససింహునిచేఁ దనరెక్కలు వెనుకకు బిగియఁగట్టించుకొని, చాలగ వారికి నమ్మఁబలికి లోపలకుఁ గొంపోయెను. ఆమందిరమున నుత్తరభాగమున నొకమూలకుఁ జని యచట నేలపై బాదములతోఁ దట్టెను. భూమి తెరువిచ్చినటుల గానిపించెను. తలుపులో నమర్చిన కవాటువలె నొక శిలాకవాటము సగము భూమిలోనికిని సగము పైకిని దెఱచుకొని భూమ్యంతరమున బిలమార్గమును సూచించెను. విస్మయమనంబులతో సింహులాబిలాంతరము డాయ లోనికిఁబోవు సోపానతతి గోచరమయ్యెను. వనచరుఁడా నేల కొట్టుఁ బ్రవేశించి కొన్ని నిమిషములకు మరల నేగుదెంచి వెనుకకు విఱిచికట్టిన కొంతలమునుండి బంగరునాణెములు జారవిడిచెను. సింహులమితాశ్చర్యమగ్నులై కిరాతులు దోచితెచ్చిన ధనమెల్ల నచట దాచిరని గ్రహించిరి. సాహససింహుఁడా నేలబిలమున కమర్చినకవాటు తలుపు మూసికొనిపోకుండఁ బట్టియుండ, సంగరసింహుఁడును నూత్నసేవకుఁడు సోపానములుదిగ్గి లోపలఁ బ్రవేశించిరి.

భూమ్యంతర్భాగమున నున్న ధనకోష్ఠమంత విశాలముగా నున్నను నందలి ధనరాశి సింహునిమనంబునత్యంతాద్భుతరసంబున నోలలాడించెను. వారు దిగినమార్గమునఁ జొరుచుండిన స్వల్పకాంతిచేతనే యందలి వివిధ రత్నాభరణకాంతులు గన్నుల మిఱుమిట్లు గొలుపుచుండె. ఆహా! ఎట్టి యమూల్యధనమెక్కడో గూడిదాగియుండెను! ఆధనలక్ష్మి వివిధభూషణాదిబహువిధరూపములఁ గాంచినచో ధనాహరణమునఁ గిరాతులొనర్చు

వంశరత్నమైన నాదు తమ్ముడెఱిగింపనున్న నూత్నవిశేషము లాలకింప నావీనులు తత్తరపడుచున్నవి”

“అన్నయ్యా, మనము మహమ్మదుశాహిని మయూరసింహాసనారూఢునిగ నొనర్చినదాదిగ, మనదు మనోభీష్టమిసుమంతయు నంతరాయము లేక సఫలీకృతమగుచున్నది. హైందవదేశమున నీయపారమహమ్మదీయరాజ్యమున మన యధికారవాహిని కడ్డుగఁ జిటికినవ్రేలినైన నిలుప సాహసించు శూరుఁడు గానరాడు. కాని యిటీవల రెండు వత్సరముల నుండి మహమ్మదుశాహి కుసుమ బీబీకి వశంవదుఁడై మన కార్యాలోచనలు పెడచెవినిఁ బెట్టుచున్నాడు గదా! అవ్వారకాంత నిన్నటిదినమున దన శృంగారవిగ్రహము నీటఁగలిపి పరలోకమున మహమ్మదు పాదపద్మములఁ బడి వేడఁబోయినది.

(పరిహాససూచకముగ) ఇయ్యది నాదుతమ్ముని పరాక్రమలీలా విశేషము కాబోలును”

(అబ్దుల్లా కోపముతో) “అరివీరకంఠకోష్ణరక్తమారగింప నలనడిన శూరఖడ్గము బలల నీచరక్తముఁ గ్రిగంటనైనఁ జూచునా? ఆతుచ్ఛగణికాంగనశిరముఁ గోయునంతటి నీచకార్యమున కబ్దుల్లా యొడఁబడునని వీరనీతిశాస్త్రపారంగతుఁడైన హస్సనాలి దలంచుట ధర్మమా?”

“తమ్ముఁడా, పరిహాసవచనమునకింత కినుకపొడమనేల? దుష్టురాలగు కుసుమమంజరి పాదుషాను దనవలలఁ జిక్కఁబట్టి మన యుద్యమములకంతరాయములు గల్పింప యత్నించుచుండుట నేనెఱుంగుదు. మనశత్రుకోటిలోనెల్ల మాయోపాయ బలాన్వితయైన పెనురక్కసి యనియు నెఱుంగుదు. జహాండరుశాహిని మంత్రివర్గముతో యుద్ధమున గూలనేసిన నీవీరప్రతాపమా రక్కసిసేడనైన డాయఁజాలదనియు నెఱుంగుదు. కావుననే నేనైనఁ దెలుపకుండ దానిని మారణము సేయ సంవ

త్సరమునుండి నేను నెఱపుచుండిన రాజనీతి నిప్పటితో పరిపూర్ణ విజయమందఁగలిగినది”

“ఏమి! కుసుమబీబీ చెలికత్తియలతో యమునాతరంగిణి నౌకావిహారము సల్పఁబోయి విహారనౌక కాలవశమున మునిగిపోవుటచే ప్రాణములు గోల్పోయెనను వార్త యసత్యమా? సఖీజనపరివృతయై యమునానదీ తీరస్థమైన శృంగారగిరి నొకటి రెండు దివసములు వసించినదని మదీయగూఢచారులవలన వినియుంటిని. ఇయ్యది యుగల్లవార్తయేనా?

“ఇందసత్యమేమియు లేదు”

“అట్లయిన గుసుమబీబి మరణమునకు నీప్రభావ మెట్లు కారణమయ్యెను?”

“శృంగారగిరిపుష్పవన వాటికల కేళి సల్పుటకును నౌకావిహారము బోవుటకును కుసుమమంజరిని సఖీజనములు ప్రేరేపించినది గూడ మదీయరాజనీతియే సుమా”

“అది యెట్లు? నీదుచెయిదము దురవగాహముగ నున్నది?”

“రాజనీతిపారంగతునికృత్యము లెన్నఁడైన సులభగ్రాహ్యములుగ నుండునా? రాజనీతివిదుఁడు కరగతమైన పక్షినిఁ బెంపుడుచిలుకవలె మిక్కుటమగుగౌరవమునఁ గొనగోళ్ల దువ్వుచుఁ గడు దవ్వున నిగూఢవనమున నున్న కిరాతునిఁగూడఁ దానుతలచిన క్షణమునకుఁ బడద్రోయఁగలుగును. ముందెన్నఁడో కావలసినకార్యమున కిప్పుడె పన్నుగడవేసి సిద్ధపఱచును”

“అన్నయ్యా! నీదు రాజకీయతంత్రప్రభావ మిసుమంత నేనెఱుంగుదు. పరాంకుశాహి మొదలుగ ఢిల్లీపాదుషాలందఱు చేతికీలుబొమ్మలను నది నేనెఱుఁగనా? విహారరాజ్యముఖ్యపట్టణమైన కుసుమపురమున వసించుచుండియు, సమస్తమహమ్మదీయరాజ్యములోని నిఖిలరాజతంత్రములను సూత్రధారునివలె నడపుచుండుదువు. కుసుమబీబీ గూఢవధావిధా

# ఐదవ ప్రకరణము.

ప్రయాగపట్టణాంతిక పుష్పవనంబున మహీజాగ్రకుసుమలతా గుచ్ఛములు సాయంసమయారుణదీధితుల మెఱగప్పుకొని చూపఱకు విందొనర్చుచుండె. భాస్వంతుఁ డపరార్ధగోళంబునకుఁ బయనమైపోవ గులాబిచాయల వలువల నలంకృతుండై పశ్చిమదిశావీధిఁ గన్పట్టుచుండె. ఇటుల ప్రయాణోన్ముఖుఁడై చను సహస్రకరునకుఁ గాలసచివుఁడెత్తిన కెంజాయదుప్పటమన నొప్పు నుల్లాభముపగిది యభ్రఖండమొండగుణకాంతుల వెదఁజల్లుచుఁ బశ్చిమ గగనతలమున నలరారుచుండె. దిననాథుని ప్రయాణమహోత్సవముఁ గాంచఁబోయి నిజగృహంబులకుఁ మరలు ప్రజానీకమోయన వివిధశకుంతములు తమ కులాయంబులకుఁ బారులుగట్టి చనుచుండె.

అట్టిసమయమున నాపుష్పవనమార్గమున నిరువురు మహమ్మదీయులు విలాసవిహారము సలుపుచు మందసమీరుని కెదురుగ మెల్లమెల్లన నడచుచుండిరి. వారు ధరించిన విలువ దుస్తులును నొయ్యారంబునఁ గ్రాలు నడకతీరియు, రత్నఖచితములై బంగరుకట్టుల నలంకృతములైన వారిచేతికఱ్ఱలును, విగ్రహంబుల విలాసవైఖరియు వారు మహీశులో భాగ్యకుటుంబమున జనించిన భోగులోయని చూపఱకుఁ దోపఁ జేయుచుండెను. వదనవర్చస్సున గల సామ్యమును బట్టియు, నిరువురకు నొక్కటిగ నెలయు బోలికనుబట్టియు, వారన్నదమ్ములని చూపఱు గ్రహింపవచ్చును. ఏమికారణముననో సేవకు లెవ్వరు లేకయె చనుచుండిరి. పూలమొక్కలకుఁ బ్రోదిసేయుచున్న తోటమాలికిఁ గూడఁ గనుదవ్వఁజనిరి. ఏలొక్కో యొకరితో నొకరు పలుకైన నాడుటలేదు. మరందపానమున

నొసలెత్తుంగక, యియ్యది మకరందపూరిత కుసుమగుచ్ఛ మియ్యది శుష్క-పుష్పగుచ్ఛ మియ్యది చిత్రవర్ణలతా నికుంజ మియ్యది పుష్పవిరహిత తరుణవృక్షమను జ్ఞానములేకుండ, సచటలతల, విరుల, తరుశాఖాంచలముల విచ్చలవిడి నున్మాదుల పగిదిదుముకులాడు మధుపముల యవ్యక్త ఝంకారములఁగాని, లతల, లతాంతముల, లేఁగొమ్మలమలయ సమీర కాముకుఁ డొనరించు కేళీవిహారములఁగాని, పక్వములై మధురఫలంబులఁబక్వభాగంబుల జూరఁ గొనుచుఁ దమచోర కృత్యమున నిర్భయముగ విజయధ్వజముల వెల్లడిజేయుచున్న వోయన, నేకలశుశుక తండంబుల మధురకంఠధ్వనులఁగాని, నాసోదరులు పరిశీలించుటలేదు. వేయేల? కేవలశృంగారము లెవ్వియు వారిదృష్టుల నాకర్షించుటలేదు. వారు దీర్ఘాలోచనా సూచకశూన్యదృష్టులఁ బరపుచుండిరి. తమ్ముఁగొంపోవు నిపుద మార్గమునుబట్టి పక్కలకుఁ గేళాకూళికని, చంద్రకాంత వేదికాశోభితంబైన కమలాకరంబులకును, జలువలు వెదఁజల్లుఁబూఁజప్పరంబులకును గల చిత్రత్రోవలనైనఁబోవఁ దలంపకుండిరి. అవ్వనమధ్యమున వారు నడచు బెనుమార్గమున నిదానముగ నడచుచుండిరి. ఇటులఁ బోయి తమాలతరుషండము బలసినయొకతావు సమీపించిరి. తాము నడచుమార్గము వీడి యిరులుగ్రమ్మునా వృక్షములగమిమధ్యమున వెలయు నొక మంటపముఁ జేరిరి. మంతసమాసువారివలె సలుతట్టులఁ బరిశీలించి యీవగుప నాంధ్రీకరించినరీతి మహమ్మదీయభాషలోవారు ప్రసంగింపసాగిరి.

“అన్నయ్యా, భవదీయవిహారరాజ్యసంబంధములైన కొత్తవిశేషము లెవ్వియు నీవు దెల్పలేకున్నను, నీవిటను విచ్చేసినందులకు హ్లాదాయకమైన నూత్నవిశేషమొండు దెల్పగలనుసుమా”

“మహమ్మదీయ శూరాగ్రేసరులలో సగ్రగణ్యుఁడైన నామ తమ్ము డబ్దుల్లా తనదు పరాక్రమవిశేషముల చెప్పలేకుండునా? సయ్యాను

పరపురుషులనెన్నఁడును కన్నెత్తి చూచియైన నెఱుఁగని యాపతివ్రతారత్నము తన్ను దుస్ససేనుఁడు ముట్టుటయేగాక శిరోజములను పట్టుకొని నిండుసభలోని కీడ్చి తెచ్చి పరాభవించుటచే నామె కాగ్రహము కలిగెను. ఆపత్సమయముల యందామె యెన్నఁడును ధైర్యమును గోలుపోయి బేలవలె చింతించు స్వభావము కలది కాదు; కనుక గంభీర స్వరముతో నాకోమలి సభ్యులనందఱిని చూచి యిట్లు పలికెను. "ఓసభాసదులారా! ఇందఱు ధర్మవేత్తలును న్యాయశీలురును గల సభలో నీదుశ్శాసనుండు కొంకుజంకు లేక కొంగుమాసిన పరస్త్రీని నన్ను కురులుపట్టి యీడ్చి పరాభవించుచున్నాఁడు. మీరలీవిధముగా చూచుచు నూరకుండుట యుచితమగునా! ధర్మరాజు నన్ను జూదమున నోడిపోయెనన్న విషయమునందలి న్యాయాన్యాయములను ముందుగా విమర్శించుఁడు. ఈమహాసభలో నాయాపదను బాపువారెవ్వరును లేరా! ఇందఱు వీరులుండి యొక్క యాఁడుదాని మానమును రక్షింపలేరా! నేనాఁడుదాననైనను నబలననుకొనుచున్నవారు కాఁబోలు. ఆర్తత్రాణపరాయణుండైన నారాయణుండు నాపట్లగలఁడు. మీరలెల్లరు నుపేక్షించినను నతఁడు నన్నుపేక్షింపఁడు." అని పలికి యీశ్వరధ్యానము చేయుచుండెను.

ఆమహాసభయందనేక నీతిశాస్త్రవేత్తలును పలుమంది న్యాయవాదులును బహుసంఖ్య ధర్మరక్షణతత్పరులును సాధువులును వృద్ధులును మహారాజులును నుండి యందఱును చూచుచు నూరకుండిరి. దుర్యోధనుని కెదురాడ నోడి మహారాజులును బంధువులు నూరకుండిరి. తమమాట వినఁడుగదా యని తలఁచి విదురభీష్మాదులు మిన్నకయుండిరి. కర్ణుఁడు మొదలయిన యాతని మిత్రులు స్నేహితునకు ప్రియముచేయఁ దలంచి కావనైరి. సభయంతయును నిశ్శబ్దముగా నుండెను. తమ యన్నయగు ధర్మరాజు మూలమున నింత పుట్టెగదా యని భీముఁడు ధర్మజునిపై నాగ్రహము వహించి యుండెను. ధర్మపరుండగు నగ్రజుని నిందింపఁదగదని యర్జునుఁడు భీముని నివారించుచుండెను. ఆమహాసభయందప్పుడన్యాయము నిశ్శంకముగా రాజ్యము చేయుచుండెను. అధర్మమెంత బహిరంగముగా జరిగినను నిందనీయమే యగును గాని జనమాన్యతను పడయజాలదుగదా! సజ్జనుల కనేకులకీదుష్కృత్యము సమ్మతము లేకుండుటయేగాక యసహ్యతను నాగ్రహమును కలిగించుచుండెను. కాని యిది యన్యాయమని నొక్కి వక్కాణించి వారింప ప్రయత్నింప గల సాహసుఁడు లేకపోయెను.

ధర్మ మెంత బలహీనముగానున్నను ధైర్యమును మాత్రము కోలుపోవదు. ధర్మదేవత యావహించిన మనుష్యునకు జంకుగొంకులుండవు. తన ప్రయత్నము సాగనిమ్ము, మాననిమ్ము ప్రకటింపక యుపేక్షింపజాలదు. ఆసమయమున నామహాసభలో నెల్లవారును నివ్వెరపడి చూచుచుండ సాధుజనులందరును ముదమునొంద ధర్మవేత్తలయిన వృద్ధజనులందరు సిగ్గునొంద, పాంచాలీ పాండవేయుల వదనపద్మంబులింపుక వాడుదేర నొక బాలుండు మహాధైర్యసాహసములతో లేచి యిట్లు పలికెను.

సభ్యులారా! వృద్ధులును-పండితులును నగు మీరెల్లరు నూరకుండగా నెల్లవిషయముల బాలుడనగు నేను సాహసించి పలుకుటకు క్షమింప వేడుచున్నాడను. ఈయాజ్ఞసేని యడిగిన ప్రశ్నమును మనమందరమును న్యాయమైన దృష్టితో విచారించి చూడవలయును. పక్షపాతము వహించితిమేని పాపమును నపఖ్యాతినినొందుదుము. జూదము సప్తవ్యసనములలో నొకటి గదా! ద్యూతకార్యమునందు ధర్మమెట్లుండును? పాంచాలి పంచపాండవులకును ధర్మపత్ని గదా! అందరికిని సమాన ధనమైన యాస్త్రీరత్నమును ధర్మరాజొక్కరుడును స్వతంత్రించి జూదమున పణముగా నొడ్డుట కధికారమే లేదు. మరియు ధర్మరాజు ముందుగా తన్నోడి పోయెనుగదా! తాను దుర్యోధనుని ధనమైపోయినాడు గదా! అతనికి ద్రౌపది నొడ్డుటకేమి యధికారముగలదు. ఒకవేళ ద్యూతకృత్యమున గాక వేరొక రీతిగా గెల్చినను పతులందరు నంగీకరించినను ద్రౌపది దాసియైనను కులాంగనయును మానవతియు నగు నామె నిట్లు పరాభవము చేయనగునా! ఇదివిన్న సజ్జనులెవ్వరైన సమ్మతింతురా! ఇప్పుడున్న సజ్జనులకేరికైన నిది సమ్మతముగా నుండెనా! ఇది పాపకార్యము. ఇది యపకీర్తికరము. అధర్మము! అధర్మము! అధర్మము! ధర్మదేవతయే నన్నిట్లు బాహాటముగా చాటుమని ప్రేరేపించుచున్నది. ఓదుర్యోధనా! పతివ్రత నీరీతిగా క్షోభపెట్టుట నీకు క్షేమముగాదు. ఆమె పతులు దిగ్దంతులు గాని సామాన్యులుగారు. ధర్మరాజు సాక్షాత్తుగ ధర్మరాజు గాని వేరొకఁడు కాడు. తమ్ములా తని యాజ్ఞ దాటలేక చూచుచున్నారు కాని మరియొకటి కాదు. కృష్ణుని పంచాయుధములవలె నామహావీరులు విజృంభించిరేని నిలువగలవారెవ్వరును లేరు. అన్నియును యోజించుకొనుము. నీకీర్తిని మర్యాదను కాపాడుకొనుము. ఓక్షత్రియవీరులారా! మీరలందరు నిది న్యాయము కాదు న్యాయము కాదని మొఱ్ఱలిడి యీయాక్రమము నేలవారింపకున్నారు? మానవతులు మానములను కాపాడ నక్కఱకురాని మీవిక్రమము

లేక నెందుకు? ద్రౌపది క్షత్రియకన్య. మహారాజు పుత్రిక. పరమపతివ్రత. కులటలను సయితముకూడని పరాభవ మీ కులకాంతకా! మీకేల యభిమానములేదు? మీరందరును క్షత్రియులు కారా! మీకు జాత్యభిమానమైనను లేదా!''

ఈవిధముగా నెల్లవారి యుల్లంబులును తల్లడిల్లునట్లు మేఘగంభీరవచనములతో ధర్మబోధ గావించిన యాసుధీరుండే వికర్ణుడు. అతడు దుర్యోధనుని యన్నయు దినము నతని సేవలో నున్నవాడే. అయిననేమి? పిన్నవాడైననేమి? ధర్మతత్పరుడు. ధర్మాత్మునకు తనవారు పెరవారనను భేదములేదు. ఆహా! ఆవాక్యములెంత ధర్మయుక్తములుగానున్నవి. భీష్మాదులు సయితము తమ యుపేక్షాభావమునకు తలలు వంచుకొనిరి. అనర్థ పరిగ్రాహకులు ధర్మప్రసంగములు విందురు గాక, వినకుందురు గాక! చేయుదురు గాక మానుదురు గాక! ధర్మవాదికి చెప్పుటయే తనకర్తవ్యము. వికర్ణుడు తన పని నెరవేర్చుకొని చరితార్థుడయ్యెను. ఈసందర్భమున పల్లెత్తుమాటన్నను దుర్యోధనునితో పలుకక మౌనము వహించి యూరకుండిన విదురభీష్మాదులు తప్పక నిందనీయులే యగుచున్నవారు. మేలు! బాలకా! మేలు. మహాత్ములవంటి ధర్మపరులయ్యును మౌనము దాల్చిన వృద్ధుల కెల్లరకు సిగ్గువచ్చునట్లు ధర్మోపన్యాసము గావించి దీనురాలైన ద్రౌపది పక్షమున వాదించి జన్మమును సార్థకము చేసికొంటివి. నీకీర్తి చిరకాలము ప్రకాశించును గాక! నీవంటిబాలురు రసలీ యార్యావర్తమున నెల్లపుడు నుదయించి వర్ధిల్లు మందురు గాక!

వికర్ణుని పలుకులు సభ్యులలో ననేకులకు వింతను సంతోషమును పుట్టించెను. వారలందరు నాబాలకుని రత్వమును తమలోతాము మెచ్చుకొనిరి. ఆవాక్యములు దుర్యోధనునకును నతనిపక్షమువారికిని మాత్రము వెగటుగానుండెను. సుయోధనునికి బహిఃప్రాణమువలెనుండి సర్వదా యతనియిష్టమునే చేయు కర్ణుడాపలుకులు విని లేచి యాబాలునధిక్షేపించుచు నిట్లనియెను. వికర్ణా! నీకన్న పెద్దలముగు మేమిందరము నూరకుండగా బాలుడవైన నీవిట్లు ధర్మములు బోధింప దొరకొనుట తగునా! ధర్మరాజు ద్రౌపదిని పందెమునొడ్డగా మరచి యోడిపోవుటయే యధర్మమని చెప్పితివి. అది యధర్మమేయైనయెడల దానికి పాండవులందరు నూరకుందురా! మానవతియగు యాజ్ఞసేనిని సభలోనికీడ్చి తెచ్చుట యన్యాయమని పలికితివి. అయిదుగురు పతులకు పత్నియైన స్త్రీ వ్యా

వతియెట్లగును? ఇట్టియాడుదాని నీడిచి తెచ్చుటయే గాక వస్త్రవిహీనను చేసినను దోసము లేదు. అని యొకదానికొకటి సందర్భము లేకుండగ నట్టహాసము చేయుచు పలికెను.

ద్రౌపది నెక్కసక్కె మాడుటయే పనిగా కర్ణుడాడిన యీ చివరవాక్యము పాపము! పాంచాలి కెంతయో యాపదకు మూలమయ్యెను. అదియే కౌరవవంశనాశనమునకు కారణమయ్యెను. ఒక్కొక్కసమయమునందాడినమాట యెంతలేనిపనులైన చేయును. ఒకప్పుడామాటలు మేలునకును మరియొకప్పుడు కీడునకును గూడ మూలములగుచుండును. మూగవానిముందర ముక్కుగోసుకొన్నట్టుగ నసలే క్రూరుడును దుష్టుడును నైన దుర్యోధనునిదగ్గర కర్ణుడాడినవాక్కులు దుర్యోధనునిదౌష్ట్యమును మరింత బలపరచి క్రొత్తపుంతను త్రొక్కించెను. వస్త్రవిహీనత యనువాక్యము జ్ఞాపకము రాగానే దుర్యోధనుడు పాండవులుధరించిన వస్త్రములు కూడ నోడిపోయిన ధనములోనివే యగును కావున వానిని పుచ్చుకొనుమని దుశ్శాసనుని చూచి చెప్పెను. ఆమాటలు వినినతోడనే పాండవులు తమమీది వస్త్రములను దీసి యిచ్చివేసిరి.

దుశ్శాసనుడు దుర్మార్గులలో నగ్రగణ్యుడు. ఖలుడు. నీచుడు. మూర్ఖశిరోమణి. పాపభీతియు లజ్జయు నెరుంగడు. ఆమహాసభలో నందరు మ హాజనులు చూచుచుండ నతిశౌర్యవంతులగు పతులెదురనుండ మానవతియు పతివ్రతయు నగు ద్రౌపది కట్టుపుట్టంబులు విప్పుటకై సాహసించిన యవివేకి యెట్టివాడో చదువరు ులకు చెప్పనక్కరయే లేదు. నిండుసభలోనికి కురులుపట్టి యీడ్చి తెచ్చినందుకే సిగ్గును ాపాదమును చెంది యింక నేమియవమానము చేయుదురో గదా యని యేడ్చుచు పులిబ ారిని బడినలేడి కూనవలె తల్లడిల్లుచున్న పాంచాలిహృదయమా సమయమున నెంత చంచ ంచినదో పాపమా కోమలి యెంతభీతిల్లినదో యామానవతి యెంత యభిమానమును లజ్జను ను నొంది రక్షించువారు లేక దుఃఖించినదో తమభార్యను పరపురుషుడా పరికారముగా ాచేయరాని యవమానమును చేయుచుండ విశ్వమునెల్ల గడగడలాడింప శక్తిగలిగియును త్రిలోకములను శిక్షింప రక్షింప సమర్థతగలిగియును ధర్మనిబద్ధులై శౌర్యహీనులవలె చూచుచు నూరకుండవలసి వచ్చిన యాపాండవుల హృదయమెట్లుండెనో యామహాసభ లోని సజ్జనులా మానినీపరాభవకూపకమగు పాపకృత్యమును చూడలేకయు దుర్యోధనుని ) కెదురాడలేకయు నుల్లంబుల నేమని తలంచిరో యెవ్వరును వ్రాయజాలరు.

కులస్త్రీలమాట యటుండ కులటలకైన నిట్టిపరాభవమయ్యెనన్న విన్నవారికెవ్వరికిని నసహ్యమును రోషమును కలుగకమానదు. ఎవ్వరును నిటువంటి నీచకృత్యము దోషము దోషము తగదు తగదని నిందింపకమానరు. అట్టిలో భార్యకట్టిపరాభవము కన్నులయెదుట జరుగుచుండ నెవ్వడు సహించి యూరకుండగలడు? భీమబలుండగు భీముడు మహారోషమున కన్నులెఱ్ఱజేసి భీకరాకారుడయ్యెను. కాని యన్నగారి యాజ్ఞలేనందున నేమియు నప్పుడు పగతీర్చుకొనుట కవకాశము లేకపోయెను. కాని యాయాగ్రహము నాపుకొనజాలక యట్టిదుష్కృత్యమును చేసిన దుశ్శాసనుని రొమ్ము పగులగొట్టి చంపి దుర్యోధనుడు చూచుచుండగనే యాతనిరక్తమును గ్రోలెదనని ఘోరప్రతిజ్ఞ చేసెను.

తనకు ప్రాప్తమైన పరాభవమునకును సహాయులు రక్షింపగల సమర్థులు గలిగియు దిక్కులేనిదానివలె నగుటకును పాపము ద్రౌపది దుఃఖించిన దుఃఖమింతయంతయని చెప్పనలవికాదు. అప్పుడు కన్నులనీరు కాలువలై ప్రవహింప గద్గదస్వరముతో సభ్యుల నెల్లరను సిగ్గున చూడజాలక చూచియు నెలుంగెత్తి యిట్లు మొఱపెట్టెను. ఓమహాజనులారా! మహారాజైన ద్రుపదునిగర్భమున బుట్టియు కడుగారాబముగ బెరిగియు పాండుమహారాజు కోడలినయ్యు మహాబలశాలురగు పాండవులకైదుగురికి భార్యనయ్యు నాగర్భశ్రీమంతురాలనై యధికసౌకుమార్యము గలిగి యెండకన్నును వానకన్నును నెఱుంగక సఖీసహస్రసేవితనై పతివ్రతనై మానవతినై యున్న నావంటిదానికే మానమిట్లు నిలువనేరనపుడు సామాన్యస్త్రీలగతి యడుగవలసినదేమున్నది? ఆనాడు నాస్వయంవరమున నీమహారాజులందరిచేతను నట్లు చూడబడి యీనాడు మరల నిట్లు చూడబడుచుంటిని. కటకటా! నాయవస్థ నేమనవచ్చును. ఓమహామహులారా? న్యాయమూర్తులారా! నేనీకౌరవులకు నిజముగా దాసినైతినా? ఒకవేళనైనను నిట్లు పరాభవించుట న్యాయమా! దయచేసి మీరే శీఘ్రముగా యోచించి చెప్పుడు. నేనిట్లు దీనురాలనై కుయ్యిడుచుండ నెవ్వరును నామాటలకు ప్రత్యుత్తరమియ్యరేల? ఇంతటిమహాసభలో నొక్కయాడుదాని మానరక్షణము చేయజాలినంతపాటి పురుషుడొక్కడును లేడా? యని గట్టిగా మొఱపెట్టెను.

అంతట భీష్ముండు పాంచాలియెడ కనికరముగలవాడై యమ్మా! పాంచాలీ! కౌరవులు తాము చేసినపాపమునకు ప్రతిఫలము త్వరలోనే యనుభవించెదరులే! దుఃఖింపకుము. అని యూరడించెనట! రగులుచున్న యగ్నిమీద నాజ్యము పోసినట్లు కర్ణుడాస

మయమున రోషశోకవివశురాలై యున్న పాంచాలిని చూచి కాంతా! అయిదుగురు పురుషులను పెండ్లియాడినందులకు ఫలమనుభవించితివిగదా! ఇకనైన సమర్థుడగు మగనినొక్కని వెదకికొనుము. అని యెగతాళి చేసెను. దుర్యోధనుడు తానుమాత్ర మూరకుండ నేల యని ద్రౌపదిని తనతొడపై గూర్చుండుటకు రమ్మని సంజ్ఞచేసెను. ఈవ్యాపారమంతయు కనుంగొనుచున్న భీమసేనుడు క్రోధావేశహృదయుడై యతడన్నదానికి ప్రతిఫలముగా యుద్ధమునందు దుర్యోధనుని తొడలుఖండించి వధించెదనని ప్రతిజ్ఞచేసెను.

శ్రీకృష్ణుడు పాండవులకును కౌరవులకును కూడ సమానబంధువేయైనను పాండవులు ధర్మవంతులై న్యాయశీలురై సత్ప్రవర్తనము గలిగియుండుటవలన మొదటినుండియు పాండవులనెక్కువగా ప్రేమించుచు నెల్లప్పుడును వారలకు తోడునీడయై కంటికి రెప్పవలె కాచుచుండెడువాడు. ధనుర్విద్యయం దధికుడగుటచేతనో సద్గుణసంపన్నుడని యేమోకాని యర్జునునియం దతండధికానురాగమును నెక్కువ స్నేహభావమును గలిగియుండెను. అట్లనే ద్రౌపది సుగుణశీల యనియు విద్యావతియనియు పరమపతివ్రతయనియు శాంతహృదయురాలనియు నామె యెడకూడ నధికగౌరవమును ప్రేమయు గలిగి సహోదరికన్న నెక్కుడుగా చూచుచు నాదరించుచుండెను. ద్రౌపదియు పాండవులును కూడ కృష్ణుడే తమకెల్లరకు నేడుగడయని తలచుచుండిరి. కృష్ణునిపరిజ్ఞానమును, నుదారభావమును, ధర్మరతియును, దూరదృష్టియును, శాంతస్వభావమును, శౌర్యసాహసములును, చూచి ధర్మరాజుసయితము దేవతాంశసంభూతుడుగా నతని భావించి భక్తితాత్పర్యములు గలిగి సంభావించుచు పూజించుచుండెను. అంతకన్న నికరక్షకులు లేరని తలచి ద్రౌపది హా కృష్ణా! ఆపదుద్ధారకా! యని స్మరించెను.

శ్రీకృష్ణుడు సహజముగా దయార్ద్రహృదయుడు. నీతిపరుడు. ధర్మరక్షణపరాయణుడు. శరణాగతత్రాణబిరుదాంకితుడు. దీనబంధువుడని పేరుపడినవాడు. ఆపదలోనున్నయెడల నెవ్వరికైనను ప్రాణములడ్డము వైచియైనను రక్షింపకమానడు. ఆడినవాక్యము తప్పడు. సర్వజనులను సమభావముతో చూచువాడు. పరులపరితాపమును కనజాలడు. వినజాలడు. ఎవ్వరికైన నించుక పరాభవమయ్యెనన్న నతడు సహించడు. ఇట్టి మహనీయుడు స్త్రీలుమానభంగమగుచుండ నోర్చియుండగలడా! పరమభక్తురాలగు పాంచాలి మొఱ్ఱ యాలకించి మహాత్ముడైన కృష్ణుడక్షయమక్షయమని పలికెనట! అంతట నామహాపతివ్రతాశిరోమణికి వలువలక్షయమై మానము రక్షింపబడియెనట! అప్పుడు

సభలోనివారందరును ద్రౌపది పాతివ్రత్యమహత్త్వమున కాశ్చర్యమొందిరట. కౌరవులు నిర్విణ్ణులైరట.

సుగుణవతియగు పాంచాలికి జరిగిన పరాభవమునంగతిని గాంధారివిని మిగుల విచారించి విదురుని వెంటఁదీసికొని ధృతరాష్ట్రునివద్దకరిగి తమపుత్రుఁడగు దుర్యోధనునకు బుద్ధిచెప్పుమని వేడుకొనెను. అంత ధృతరాష్ట్రుఁడు దుర్యోధనుని పిలిచి మందలించి యనంతరమున ద్రౌపదిని పిలిపించి యమ్మా నీకు దుష్టులగు మాపుత్రులొనరించిన పరాభవమునకు చాలచింతిల్లితిమి. నీవు సుశీలవు, నీకు నేను మేలుసేయగోరియున్నాఁడను. నీవేమికోరెదవో చెప్పుము. అని యడిగెను.

సుగుణమణియగు ద్రౌపది ధర్మరాజును దాస్యవిముక్తుని చేయవలసినదని కోరెను. ఆవరమునిచ్చి యాంబికేయుఁ డింకొకవరమడుగుమనెను. భీమార్జుననకులసహదేవులను గూడ స్వతంత్రులను చేయగోరుచున్నదానవని యాసతీమణి పలికెను. కౌరవేశ్వరుఁడామె సౌజన్యమునకాశ్చర్యపడి యింకొకవరమడుగుమనెను. అప్పుడు ద్రౌపది యిట్లనియెను. అయ్యా! వైశ్యస్త్రీకొక్కవరమునకును క్షత్రియకాంతకు రెండువరములకును బ్రాహ్మణభామకు నూరువరములకును నధికారము గలదని యార్యులు చెప్పుదురు. ఇంతకన్న నెక్కువనేనెట్లు వేడుదానను? అని యుత్తరమిచ్చెను.

యాజ్ఞసేనియౌదార్యమునకు ధృతరాష్ట్రునకును గాంధారికినికూడ మెచ్చువచ్చి సంతసము కలిగెను. ఆమెవినయతకును ధర్మజ్ఞతకును సమ్మానము సేయనెంచి కురుమహారాజు ధర్మరాజును రావించి మరల వారల రాజ్యమును వారికిచ్చి యేలుకొమ్మని చెప్పెను. పాండవులు పాంచాలిమూలమున రాజ్యలక్ష్మిని తిరుగసంపాదించుకొని యింద్రప్రస్థపురమున కరిగి సుఖముగా రాజ్యము సేయుచు కాలము గడుపుచుండిరి.

దుష్టుడెప్పుడును పరులసౌఖ్యసంపదలను చూచి సహింపజాలఁడు. ధర్మవర్తనులగు పాండవులు హాయిగా బ్రతికియుండుటను దుర్యోధనుండోర్వలేకపోయెను. పాండవులు సుఖముగానున్నంతకాలమును తనకు గౌరవమును సుఖమును కలుగదని యాతండు తలంచెను. అఖండసామ్రాజ్యలక్ష్మీనివాసుఁడయ్యును దుర్యోధనుఁడు తృప్తినొందలేకపోయెను. పాండవులరాజ్యమెప్పుడపహరింతునా యనియు నెట్టులపహరింతునా యనియు నతఁడు తలపోయుచుండెను. అతనికి మఱియొకదారి కన్పడదయ్యెను. మరల నొకనాఁడు ధృతరాష్ట్రుని యొద్దకి పోయి తనయసహనమంతయు వెల్లడించి యెట్టకేలకతనిని తన

యిష్టము వచ్చినట్లు నడువ నొప్పించెను. ధృతరాష్ట్రుడు తెలిసినవాడును న్యాయపరుడును నైనను పుత్రమోహానుసారకముగా గలవాడగుటచే నెప్పటికప్పుడు పుత్రులతో నేకీభవించుచుండెను. దుర్యోధనుడు పాండవులను మునుపటికంటె నెక్కువ ప్రేమతో నున్నవానివలె నటించుచు నధిక గౌరవముతో హస్తినాపురికి రప్పించెను. పాండవులు కలుషహృదయులు కాకుండుటచేత తమపూర్వవైరమును మరచిపోయి సోదరత్వమునకు తగినట్లు వర్తిల్లుచుండిరి.

మరల ధర్మరాజును జూదమాడుమని యొకనాడు దుర్యోధనుడు పిలిచెను. తానదివరకనేకకష్టములు జూదమువలన ననుభవించియు ద్యూతలోలత్వంబున ధర్మజుడు సమ్మతించెను. ఈమారు మాయలగనియగు శకుని యోడిపోయినవారు పదిరెండేండ్లు వనవాసమును నొకయేడజ్ఞాతవాసమును చేయవలయునని నిర్ణయమేర్పరచెను. రెండవమారుకూడ శకుని మాయలమూలమువలననే ధర్మరాజోడిపోయెను. పాండవులెంతటియాపదలువచ్చినను సత్యమును [illegible]ప్పువారు కారు. అందువల్ల ద్రౌపదితోకూడ పాండవులర[illegible]మునకు ప్రయాణమైపోయి రాజ్యమునంతయు కౌరవులకే వదలివేసిరి.

పాండవులు తాము వనవాసము చేయవలసి వచ్చినను రాజ్యసుఖములు తమ్మువిడిచిపోయినవి గదాయని విచారింపక ధర్మమును నిలుపుకొనగలిగితిమి గదాయని సంతోషించుచుండిరి. అవును! న్యాయశీలురును నీతిపరులును నగు నరులు కష్టములెన్ని వచ్చినను లెక్కసేయరు గదా! ధర్మరాజ ప్రతినిధి యనదగు ధర్మరాజు తమ్ములతోడంగూడ నడవులకేగినాడని యెల్లమునులును విని యామహారాజు సాత్వికత్వమును సర్వసమత్వము సౌశీల్యము మున్నగు సుగుణములను కనుంగొనవలయునని యనేక మునీంద్రులు శిష్యసహితులై వచ్చుచు పోవుచుండిరి. ధర్మరాజు వినయవినమ్రుడై యామహాత్ములను సేవించుచు వారివలన సర్వధర్మములను తెలిసికొనుచుండెను. సకలపురాణములను వినుచుండెను. భీమాదులు మృగములను వేటాడుచు క్రూరమృగముల బారినుండి సాధుజనులను రక్షించుచు వనపర్వతనదీముఖ్యవిచిత్రములను చూచి యానందించుచు కాలక్షేపము సేయుచుండిరి.

ద్రౌపదియు నచ్చటికి నిత్యము వచ్చుచుండిన మునిపత్నుల వలనను వృద్ధమునుల వలనను పతివ్రతామణులచరిత్రములను సహధర్మిణీచర్యలను తెలిసికొనుచు వనమృగములను పక్షులను సరోవరములను పర్వతములను వివిధవృక్షములను కనుంగొని యానందించు

ఖైర—అయ్యా! నీలకంఠంగారు మీయిష్టమువచ్చినట్లు యిస్తారు. ఈనకాల్చనామా సర్టిఫైచేసి పనిచేయండి. ఆరంభములో అంత పట్టుపట్టరాదు.

నీల—నేను ఆఖరుకు రు 10 లకు తక్కువపనిచేయను. నీవు స్నేహితులైతే ఊరికేపనిచేస్తారుగాని తక్కువఫీజుమాత్రము పనికిరాదు.

మల్ల—అయ్యా! నీలకంఠముగారు నేను యీవేళవాదినికాను. మీతండ్రిగారిస్నేహితుడను. మాద్రవ్యము తృణమోపణమో పట్టుకొని వెళ్ళనిరోజు లేదు. ఏలాగో ఒకలాగున పుచ్చుకోండి.

నీల—ఏలాగా? నేను మొదటచెప్పినట్లు అయిదుహూపాయలిస్తాను. గెలిస్తే బహుమతీ వస్తుంది.

ఖైర—అయ్యా! ఆలాపోనివ్వండి.

నీల—అయితేసరే. ఏదీఆరిమాండు అర్జీదును నకలుయివ్వండి.

మల్ల—ఆకాకితము ఇచ్చుచున్నాను.

నీల—(చదివి) అయ్యా! మీదిచాలా నిక్కుబలహీనమైనకేసు. మీరు నెగ్గలేరు.

మల్ల—అయ్యా! ఇట్టాంటికేసులు నిలబెడితేనే మీకు మంచి పేరు రావడము.

నీల—పునాదిలేనిదే కొట్టయేలాగు? శవమునకెంత యలంకారము చేసిననేమి ప్రయోజనము.

ఆలాకాదు. మీరు నిర్జీవపదార్థములనుకూడా ప్రాణప్రతిష్ఠచేయుటకు సమర్థులు.

ఖైర—అవును ఆలాటివారే. ఆయనసమీపమునలాగు మొదటిసా మాన్యులేరు.

నీల—నిజమే! నేను మనయిండియన్‌లా కాక ఇంగ్లీషులా, జర్మనులా కూడా చదివినాను. అందువల్ల యేదియో చూపెట్టి పనిచేస్తాను లెండి.

మల్ల—చిత్తము. తమకేజులో యిప్పుడు సగము అనగా రు2 8 0 యిస్తాను. తక్కినది మనముమనము తరువాత చూచుకుందాము. తమరు పార్టీతో పూర్వాపరాలు పుచ్చుకొన్నట్లు చెప్పవలెను.

నీల—నేను యెంతపుచ్చుకుంటె అంతేచెప్పుతాను అబద్ధమాడను.

భైర—అయ్యా! మల్లయ్యగారు! ఆబాపతుమాటలన్ని నాతో మాట్లాడండి వారితోకాదు నేను మీయిష్టప్రకారం జరిపిస్తాను. పార్టీని తీసికొనివచ్చి యీవకాల్తునామామీద సంతకముచేయించిమున్సిబుచేత సర్టిఫై చేయించియివ్వండి.

మల్ల—సరే! అని (పేరిశెట్టినిపిలుచుచున్నాడు.)

నీల—నేను బారుకూములో నుంటాను. భైరవమూర్తిగారు! యీకేజుపిల్వగానే కేకవేయండి.

భైర—చిత్తము. ఆలాగే చేసెదను.

పేరి—ఏమయ్యా! మల్లయ్యబాబు! ఆయనతో మాట్లాడినారా!

మల్ల—పేరిశెట్టి! యీవేళనీవు సక్కాను తొక్కివచ్చినావు. నీకు మంచిబేరము కుదిరింది.

పేరి—మీదయయుంటె నాకన్నిలాభాలే. ఏకాడకుదిరింది? ఎవరిని మాట్లాడినారు?

మల్ల—నీయదృష్టమువల్ల చెన్నపట్టణం హైకోర్టు బారిస్టరుగారే దొరికినారు.

పేరి—ఇందాకా కళ్లకుబంగారపుజోళ్ళు తగిలించుకొని అడుగడుగున తలలోదిస్తూ గోర్టుచుట్టూరా ప్రదక్షిణాలుచేస్తూవున్న ఆయనేనా?

మల్ల—ఆయనే చాలాగొప్పసరీపులు ఇచ్చివచ్చినారు. ఆయనను తెలిసిన లా యీకోర్టులో యెవరికి తెలియదు.

పేరి—ఫీజు యెంతమాట్లాడినారు?

మల్ల—యాభయిరూపాయలు.

పేరి—అయ్యో! అయ్యో! యాభై రూపాయలే? కొంపగుండం వేసినావయ్యో!

మల్ల—సరే! ఇది వేయిరూపాయలుదావా. ఇందులో అంతపెద్ద ప్లీడర్లు రు 100 లక్కు తక్కువ పుచ్చుకోరు. ఇంతమట్టుకు మన అదృష్టము నీకష్టము లేకపోతే మరియొకరికిచ్చుకో. నేను వెళ్ళిపోతా?

పేరి—లేదయ్యా! బాబు బువ్వండి అనిసొమ్ము యిచ్చుచున్నాను.

మల్ల—భైరవమూర్తిగారు! ఇదిగో ఫీజు రు ౫ 0 0 ఖర్చులు 0 8 0 గట్టిగా పనిచేయించండి. ఈసారి వాయిదా వేయించండి.

భైర—సరే. పదండి.

(అందరునిష్క్రమించుచున్నారు.)

# న్యాయవాదివిలాసము.

—తృతీయగుచ్ఛము—

[రంగయ్యగారియింటివద్ద కచేరీచేయుచుండగా యీక్రిందిపద్యము చదువుచు ముష్టిమృత్యుంజయుడుగారు ప్రవేశించుచున్నారు.]

మృత్యు—గీ. జోడుగుర్రాలబండుల సొగసుమెండు
బైసికేలుబండ్లపయిన బరుగుమెండు
టీయు కాఫీలు కోకోల బోలుమెండు
కానియేమను జమలేదు ఖర్చుమెండు.

రంగ—(నవ్వుచు) ఏమిటండో! శాస్త్రిగారు క్రొత్తకవనములు చెప్పుచున్నారు! ఏమిటివి క్షేమములు? మనవాడి ప్లీడరీవ్యవహారములు యేలాగున్నవి. యేమిటి?

మృత్యు—నేను చెప్పినకొత్తకవనము దానివిషయమే (అని పైపద్యమునే జదువుచున్నాడు.)

రంగ—కుటుంబ ఖర్చుమట్టుకైనను వస్తూవున్నదా లేదా?

మృత్యు—అట్లాగైతే విచారమేలేదు. అబ్బాయి ఉద్యోగములోకి వచ్చి రెండునెలలయినది. నెలనెలకు మూడువందలప్పు.

రంగ—ఇంతలోనే అంతఅప్పు యేలాగునైనది.

మృత్యు—ఏలాగునా? లాంగుకోట్లు, ముక్కద్దాలు, సిల్కుపాగాలు బెల్టులు, ఏగెరాళచందాలక్రింద రు 100 లు బైసికేలుబండిన్ని, హా

రురూపాయలు ఇంట్లోతిండికి బజారులోనెచ్చము నూరురూపాయలు. మీదయవల్లనో! ఉద్యోగప్రభావమువల్లనో అప్పుపుడుతూవుంది.

రంగ—మీతెలివిప్రభావమువలన పుట్టుచున్నది? కాని మీవాడు పార్టీలతో తిన్నగా మాట్లాడుతాడాలేదా? గుమాస్తా అసాధ్యుడులెండి? ఏవళ్ళనో ఒకళ్ళను లాక్కొని వస్తూఉంటాడు.

మృత్యు—మావాడు గుమాస్తామాట, నామాట వింటాడా? వాడికి మాతోనే మాట్లాడుటకు తీరుబడిలేదు పై పార్టీలతో మాట్లాడుటకు అంతకంటె యవకాశములేదు.

రంగ—ఏమిటయ్యా! కోర్టులో కావలసినంత టైము ఉంటుంది పనివిశేషముండదు. మీరు ఆలాచెప్పతారేమి.

మృత్యు—చెప్పతాను వినండి. మావాడు తెల్లవారి 5 గంటలకు లేచి ఒకగంట ఏమియోచదువుకుంటాడు. తరువాత దొడ్లోకివెళ్ళడము 10 నిమిషములు, ముఖముకడగడము పదినిమిషములు, వెంటనే స్నానము అరగంట, హాట్ కాఫీ పుచ్చుకోవడం క్లీనమలడం పదినిమిషములు, వెంటనే బ్యాటు చేతపట్టుకొని సిగరెట్టుకాలుస్తూ బంతియాటకుపోయి తొమ్మిదిగంటలకు వస్తాడు. తరువాత పడకకుర్చీమీద పరుండి న్యూస్ పేపరు 10 నిమిషములు. అంతలోవంట అయినదాలేదా అని కేకవేస్తూ నేను దేవతార్చనకాకుండానే నిలుచుని ఒకమెతుకు కూర్చుని ఒకమెతుకు నోట్లో వేసుకొని లేచి కొంతసేపుపరుండి అంతలో గుర్రపుబండి సిద్ధముకాగానే ఆఫీసుకు వెడతాడు.

రంగ—రికార్డులు చూచుటయెప్పుడు పార్టీలతో మాట్లాడుట యెప్పుడు?

మృత్యు—ఆరికార్డు యెట్లావుంటుందో, పార్టీలు ఏలాయుంటారో నాకెప్పుడు కనబడలేదు. గుమాస్తామట్టుకు ప్రొద్దున్నే వచ్చి ఏదియోజెలు

ఫసలుపు చేస్తూ తనవాలంటీర్లమట్టుకు యేరుకుపోతూవుంటాడు. ఆఫీసు లోసంగతి మీకే తెలియగలదు.

రంగ—శాస్త్రిగారు! బాలనాయకం బహునాయకం అని యిప్ప టివాళ్ళమోస్తరే ఆలాగున ఉన్నది. ఈమోస్తరు కొత్తగిత్తలు మాంబా రుల్లో మూడుకాళ్ళున్నవి. వాటికి మెడమీద కాడినిలవదు. రంకెలువే యుచు కొట్టుచుట్టూవున్న పచ్చికబయళ్ళలో గంతులువేయుచూ ఉండడమే వాళ్ళపని. ఉదయంఝాము ప్రొద్దెక్కనక్కున్న రాత్రి యెన్మిదిగంటల పర్యంతం, పేక, టెన్నిసు, బిలియర్డ్సు, చెస్సు, మొదలగునా టలతోను క్లబులోచేరి వేళాకోళాలు వెక్కిరింతలతోను కాలక్షేపము చేస్తూవుంటారు. ఆరంభశూరత్వము కొన్నాళ్ళు యీలావుంటుంది తర్వా త అన్ని మూలబడతాయి.

మృత్యు—వాళ్లచిన్నతనపుచేష్టలు మూలబడడముమాట అబ ద్ధము కాని కడుపునిండా గంజి లేక నేను మూలబడినాను. నాముష్టిచెంబు మూలబడగానే నాకు నవనాళ్ళు ఉడిగిపోయినవి. ఏమిచేయుదు మహారా జువలె ప్రొద్దున్నే లేచి స్నానముచేసుకొని సంధ్యవార్చుకొని, మడిగావుం చిన ధోవతులుకట్టి విభూతిపిండికట్లు ధరించి అక్షయపాత్రి చేత బట్టుకొని మూడుఘళ్ళ మూడునిమిషములలో గిరగిరచక్రభ్రమణమువలె తిరిగిమూడుకుంచాలబియ్యముమూటకట్టుకొని యెవరియింటికాడనో భోజన ముచేసికొని రెండుఝాములకల్లాయింటికివచ్చిమధ్యాహ్నమంతాసుఖముగా నిద్రపోయేవాణ్ణి. ఇప్పుడేమిసుఖములేదు. తెల్లవారినదిలగాయతు యీరా యడకు పాలు, పెరుగు, ఫలహారములు తయారుచేయించేసరికి నాతలప్రా ణము తోకకువస్తున్నది. ఏందుకైనా వెడితే కోమట్లు సణుక్కోకుండా యివ్వరు. ప్రతిసరుకుకు ధరయెక్కువ, నాణెముతక్కువ యివ్వడం ఆలస్యము.

రంగ—మీరు ప్రియివేటులో మందలించలేకపోయినారా?

మృత్యు—నేనుమాట్లాడితే యింగ్లీషున తిట్టుకొంటాడు. నాన్సెన్సు అంటాడు, గెట్టవుట్ అంటాడు మేమిద్దరము పోట్లాడుతూవుంటే చూచేవాళ్లకు బాగావుండదు. ఇంట్లోపిడితర్వాత కుర్రవాళ్లకు, జీతాలు, తిండి, బట్టలు యిన్ని కావలసియున్నదా! వాడికియివియేమియునక్కరలేదు. ఇంకా నావద్ద డబ్బు ఉన్నదనియే మావాడి యభిప్రాయము.

రంగ—మీవద్ద డబ్బుండనేవాడుక.

మృత్యు—మీరుకూడా అలాగేఅంటారా? ఇప్పుడేమీ లేదు. అర్థము ప్రాణము ఆచార్యాధీనమే అయినదన్నట్లు ఉన్నదేమిటో యీయన చదువుకు, పెళ్ళికి, ప్లీడరీఖర్చుకు అయిపోయినది.

రంగ—మీకోడలు కాపురమునకు వచ్చిందిగదా? ఆమె అత్తమామల యెడల వినయవిధేయతగా నుంటుందా?

మృత్యు—(నవ్వుచు) ఆపిల్ల బహుయోగ్యురాలే! అయిననేమి? మనబంగారం మంచిదైతే కంసాలియేమిచేయగలడు. మాఅబ్బాయి తిన్నగా ఉండనిస్తాడా?

రంగ—అదియేమి. ఏమిచేస్తాడు.

మృత్యు—ముఖమునబొట్టువల్లకాదట, కాటుకకూడదట! పసుపు పనికిరాదట, ఎప్పుడు ఏదియోచదువుతూ ఉండమంటాడు. గవునులేగాని కోకలుగట్టవల్లకాదట, జడయేగాని కొప్పువల్లకాదట, చాకలిదెచ్చిన తెల్లబట్టలేకాని మడినోవతులు పనికిరావట. స్నానపానములున్నూ నీరు దాసీవాళ్ళచే తోడించమంటాడు. ముఖమునకు ఏమిటో సీసాలతో బురుగు తెప్పించినాడు. అది రాచుకోవడం మగడున్నంతసేపు, చదువులతోను, పేకాటతోను హార్మోనియంపాటలతోను కాలక్షేపముచేస్తూవుండాలి. ఆచారమన్నదేమియు నక్కరలేదు. అటువంటి కోడలివల్లనాకు, మాఆవిడకు సుఖ

యెంతయుంటునో మీరేయూహించండి. నాకు మీరు బాల్యస్నేహితులు గనుక యింతగా చెప్పినాను. రెండోవాళ్ళకు తెలియకుండా మావాణ్ణి నన్ను వేరు పెట్టివేయించండి. తరువాత ఎవరితంటాలు వాళ్ళమే పడుచూ ఉంటాము.

రంగ—శాస్త్రిగారూ! మీరు తొందరపడకండి. ఈయవస్థలో వేరుంటె మీవాడు చిక్కుపడతాడు. నేను ప్రయివేటులో మీవాడితో మాట్లాడి కుదురుగాపనిచేసేటట్లు చేస్తాను. లేనిపోనిఅల్లరి చేసుకోకండి. మీవాడిగుమాస్తాతో చెప్పి యీరోజునుంచి వకాల్తనామాలు మాయిద్దరిపేర జాయింటుగా వ్రాయించమని చెప్పండి.

శాస్త్రి—పంతులుగారు! మామీదమీరు యెప్పుడూ ఆలాటి అభిమానమే ఉంచాలి. వాణ్ణి యేలాగునో మార్గములోనికి దెచ్చి సంసారభారము వహించేటట్లు చేయవలెను.

రంగ—ఆలాగే! తప్పకుండా జాగ్రత పెట్టెదను. నాకు పనితొందరగానున్నది దయచేయండి.

శాస్త్రి—చిత్తము.

(అని నిష్క్రమించును.)